APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | శనివారం | 09-11-2024 | సంపుటి : 15 | సంచిక : 126 | పేజీలు : 12 | వెల : 5/-




పేదలకు మంచి విద్య
**ప్రభుత్వ లక్ష్యం**

5లో



మన ధాన్యానికి మంచి పేరుంది!

9లో

# యాదాద్రిలో సీఎం రేవంత్



- కుటుంబ సమేతంగా దర్శనం
- పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు
- ఆలయాభివృద్ధిపై అధికారులతో చర్చలు
- యాదగిరి గుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీపై సమీక్ష.

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రికి వెళ్లారు. స్వామివారిని కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. మంత్రులతో కలిసి ఆలయంలో ప్రవేశించిన ముఖ్య మంత్రికి ఆలయ ప్రధానార్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ క్రమంలోనే రేవంత్ రెడ్డి చిత్రం ముద్రించిన శాలువాతో సీఎంను సత్కరించారు.

**ఆలయాభివృద్ధిపై చర్చలు**

ఆలయంలో మౌలిక వసతులు, అభివృద్ధి పై అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చించారు భక్తులకు ఎలంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని సూచించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. యాదగిరిగుట్ట టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ అధికారులతో అలయ అభివృద్ధిపై రేవంత్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మంత్రులు కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, ఎంపీ చామల

మిగతా 2వ పేజీలో...



## సీఎం సిన్మా వేరే!

- ఇప్పుడు జరిగేదంతా ట్రైలరేనట..
- 2025లో వాడపల్లి కదనరంగమే
- కేసీఆర్‌ను ఉద్దేశించి ఘాటు వ్యాఖ్యలు
- కుక్క చావు చస్తావంటూ శాపనార్థాలు
- మూసీ ప్రక్షాళనపై రేవంత్ సీరియస్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మూసీ ప్రక్షాళనకు అడ్డు పడితే కేసీఆర్ కుక్క చావు చస్తావ్! అని సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. భువనగిరి జిల్లా ధర్మారెడ్డి పాలెంలో ఆయన మాట్లాడారు. బుల్డోజర్లు ఎక్కించి మరీ ప్రాజెక్ట్ చేపడుతాం. మూసీని అడ్డుకుంటే కుక్క చావు తప్పదన్నారు. రూ. 2కోట్లతో శివయ్య దర్శనానికి ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. నల్లగొండలో మళ్ళొకసారి మొక్క కూడా మొలవదు. ఈ సారి మూడు అడుగులోతు తప్ప మొత్తం ఊడ్చుకపోయిన్రు అని ఘాటైన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ నీ బిడ్డ మూడు నెలలు జైలుకు వెళ్తేనే నీకు దు:ఖం వచ్చింది. మా బిడ్డలు కాలు వంకర,

మిగతా 2వ పేజీలో...



## బందోబస్తు గోవిందా!

- యాదాద్రిలో కాంగ్రెస్ బలగం కిటకిట
- తోపులాటలో చిక్కుకున్న మంత్రి కొండా సురేఖ
- కదలలేని స్థితిలో మంత్రి అయోమయం
- చుట్టూ పోలీసులున్నా దొరకని దారి!
- పోలీసులు ఆపసోపాలు పడి మంత్రికి మార్గం క్లియర్

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మంత్రి కొండా సురేఖ తోపులాటలో ఇరుక్కుపోయారు. స్వయంగా రాష్ట్రానికి దేవాదాయశాఖ మంత్రి అయిన కొండా సురేఖ తోపులాటలో దేవాలయం వద్ద ఇరుక్కుపోయి ఇబ్బందులకు గురయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి పర్యటనలో ఈ ఘటన

మిగతా 2వ పేజీలో...

## రావు గారు రెఢీ!



- జైలులో పెట్టాలనుకుంటే సిద్ధమన్న కేటీఆర్
- కీలక నిర్ణయం తీసుకోనున్న సీఎం రేవంత్
- రాష్ట్ర రాజకీయాల్లో నేడు కీలక పరిణామాలు!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
తెలంగాణ రాజకీయం కీలక మలుపు తీసుకుంటోంది. మంత్రి పొంగులేటి పొలిటికల్ బాంబులు పేలుతాయని చేసిన వ్యాఖ్యలు తాజాగా ఇప్పుడు కార్యరూపం దాల్చే అవకాశం కనిపిస్తోంది. బీఆర్ఎస్ హయాంలో చోటు చేసుకున్న అక్రమాల పైన రేవంత్ గురిపెట్టినట్లు తెలుస్తోంది. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ ఫార్ములా రేసు కు చేసిన చెల్లింపులపైన విచారణకు రంగం సిద్ధమైంది. దీంతో, కేటీఆర్ సైతం తాను అరెస్ట్‌కు సిద్ధమంటూ ప్రకటించారు. శనివారం రాష్ట్రంలో రాజకీయంగా కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశం ఉందనే ప్రచారం మొదలైంది.

**కేటీఆర్ లక్ష్యంగా బిగ్‌టర్న్**

తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తి కర పరిణామాలు చోటు చేసుకుంటున్న నేపథ్యం. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లక్ష్యంగా రేవంత్ సర్కార్ అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. అందులో భాగంగా ఈ రేసింగ్ కోసం ఆర్థిక శాఖ అనుమతి లేకుండానే రూ. 55 కోట్లను అప్పటి మంత్రి కేటీఆర్ ఓ విదేశీ సంస్థలకు బదిలీ చేయించినట్లు ఈడీ అధికారులు గుర్తించినట్లు తెలుస్తుంది. ఇందులో కేటీఆర్‌ను విచారించేందుకు ఏసీబీ గవర్నర్ అనుమతి కోరింది. అదే సమయంలో సీఎం రేవంత్ నేరుగా గవర్నర్‌తో సమావేశమై

మిగతా 2వ పేజీలో...



## 36,468 మంది త్యాగం మరువలేనిది


- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ప్రపంచ దేశాలు అభినందిస్తున్నా జీరో టాలరెన్స్

**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**
న్యూఢిల్లీలో రెండు రోజుల పాటు జరిగిన యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్ సెషన్ లో మొదటి రోజు కేంద్ర హోం మంత్రి అమిత్ షా పాల్గొని ప్రసంగించారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ), హోం మంత్రిత్వ శాఖ నిర్వహించిన సదస్సులో దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖ ముఖ్య అధికారులు, కేంద్ర రాష్ట్ర ఏజెన్సీలు పాల్గొన్నాయి. జీరో టాలరెన్స్ విధానంతో ఉగ్రవాద రహిత భారత్ ను నిర్మించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందని హోంమంత్రి అన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు మద్దతిచ్చే వ్యవస్థపై పోరాడేందుకు త్వరలో జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహాన్ని ప్రవేశ పెడుతుందని ప్రకటించారు. రాష్ట్రాలకు భౌగోళిక, రాజ్యాంగపరమైన పరిమితులు ఉన్నాయని, అయితే ఉగ్రవాదం, ఉగ్రవాదులకు సరిహద్దులు లేవని అమిత్ షా అన్నారు. అంతర్జాతీయ, అంతర్రాష్ట్ర కుట్రలకు ఉగ్రవాదులు పాల్పడుతున్నారని, వారికి వ్యతిరేకంగా సమర్థవంతమైన వ్యూహాలని ఇలాంటి సమావేశాల ద్వారా బలమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ఈ సదస్సు చర్చకు మాత్రమే వేదికగా కాకుండా ఉగ్రవాదంపై పోరాటాన్ని బలపరిచే కార్యాచరణ అంశాలను కూడా ముందుకు తెస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పోలీసు స్టేషన్, బీట్ లెవెల్ల ఆఫీసర్ల నుండి ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్ వరకు, మొత్తం వ్యవస్థకు ఉగ్రవాదం వల్ల కలిగే ముప్పులపై అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని అన్నారు. నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన

మిగతా 2వ పేజీలో...

## డీటీలకు కొత్త డ్యూటీ!

- పంటభూముల రిజిస్ట్రేషన్లపై పెత్తనం
- డిప్యూటీ తహసీల్దార్లకు అప్పగించే యోచన
- అప్పిలేట్ అధికారం కలెక్టర్ చేతికి!
- కొత్త ఆర్వోఆర్ చట్టంలో ప్రతిపాదన
- ఈనెల 11న సీఎం రేవంత్ సమీక్ష
- అసెంబ్లీ శీతాకాల సమావేశాల్లో బిల్లు
- గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థకు బీజం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రాష్ట్రంలో వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అధికారం డిప్యూటీ తహశీల్దార్లకు దఖలు పడనుందా? ప్రభుత్వంలోని విశ్వసనీయవర్గాలు ఈ ప్రశ్నకు ఔననే సమాధానమే ఇస్తున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న తెలంగాణపట్టాదారు పాస్‌పుస్తకాలు యాజమాన్య హక్కుల చట్టం 2020' ప్రకారం వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ అధికారం తహసీల్దార్లకు మాత్రమే ఉంది. దాని స్థానంలో ప్రభుత్వం తీసుకురానున్న ఆర్వోఆర్-2024 చట్టంలో నాయిబ్ తహశీల్దార్లకు ఆ అధికారాన్ని ఇచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. దీనిపై అభిప్రాయాలను క్రోడీకరించిన అధికారులు ముసాయిదా ప్రతిని సీఎం రేవంత్ రెడ్డికి అందజేశారు. తహసీల్దార్లు మండలమంతా పర్యటించాల్సి ఉండటం, వారికి ఇప్పటికే పలు రకాల బాధ్యతలు ఉండటం, వారిపై పని ఒత్తిడి వంటివాటిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. డిప్యూటీ తహశీల్దార్లు కార్యాలయ వ్యవహారాలకే పరిమితమై ఉంటున్నందున, వారి చేతిలో రిజిస్ట్రేషన్ బాధ్యతలను పెడితే రైతులకు అందుబాటులో ఉంటారనే

మిగతా 2వ పేజీలో...



## లింగయ్య అరెస్ట్

**ప్రభుత్వ తీరుపై గరం**

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
రేవంత్ రెడ్డి పాదయాత్ర నేపథ్యంలో బీఆర్ఎస్ నేతలను ముందస్తు అరెస్ట్ చేశారు పోలీసులు. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి వద్ద నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను అరెస్టు చేశారు. గతంలో సీఎం పర్యటనకు అడ్డుకుంటామని హెచ్చరించారు లింగయ్య. తనను అరెస్ట్ చేయడంపై తీవ్రంగా మండి పడ్డారు లింగయ్య. ప్రజాస్వామ్యం అంటే ఇదేనా? అని ప్రశ్నించారు.




## ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

- అర్జీలు స్వీకరించిన డా.చిన్నారెడ్డి
- మొత్తం 471 దరఖాస్తులు సమర్పణ

2లో

# మావోయిస్టు కరపత్రాల కారకులెవరు?

**నీలగిరివార్త - ఇన్వెస్టిగేషన్ బ్యూరో అనిల్ భగత్ :**
మావోయిస్ట్ కరపత్రాలు వెలుగులోకి వస్తే వెంటనే రాష్ట్ర ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది ఉమ్మడి జిల్లాలోని కోల్ బెల్ట్ ప్రాంతాలు తప్పితే మరో రెండు మూడు ప్రాంతాలు అంటే అతిశయోక్తి కాదు. ఎన్నికలకు ముందు లేదా ఎన్నికల తర్వాత పాలకుల పాలనను హెచ్చరిస్తు కరపత్రాలు నిత్యం బెల్లంపల్లి, మందమర్రి, మంచిర్యాల, గోదావరిఖని, పెద్దపల్లిలలో బహిర్గతం కావడం బెల్ట్‌కు మాత్రమే సొంతం. బెల్లంపల్లి శ్యాసనసభ్యులు గడ్డం వినోద్ పై గడిచిన 11నెలలో మూడు సార్లు కరపత్రాలు రావడం అందులో ముఖ్యంగా రాజకీయ అవకాశాలు కోసం అక్షరాలకు సాన బట్టినట్లు పేర్కొనడం చూడవచ్చు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో కావచ్చు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో కావచ్చు సామాన్యులతో పోల్చితే రాజకీయంగా ఎక్కువ గుర్తింపు పొందింది మాజీ మావోయిస్టులు లేదా వారి సానుభూతి పరులు అనేది తేటతెల్లం. ఉద్యమ చరిత్ర కలిగిన వ్యక్తులు కోల్ బెల్ట్ కోటీశ్వరులుగా, ఉద్యోగులుగా, బాధ్యత గల వృత్తుల్లో ఉన్నవారు, నేర చరిత్ర కలిగిన వారు, పంచాయతీ ముఠాల ముసుగులో ఉన్న వారు ఇలా అందరూ ఒక చీకటి సామ్రాజ్యాన్ని స్థాపించి ధనార్జన దెయ్యంగా చేసుకొని బెల్ట్ వ్యవస్థను శాశించడం దశాబ్దాల ఆనవాయితీగా కొనసాగుతోంది. తమకు అడ్డు అనుకునే వారి పై అక్రమ కేసులు పెట్టించడం, బెదిరింపులు, దాడులు దౌర్జన్యం చేయడం నల్ల నేలలో సర్వసాధారణమైన అంశం. దశాబ్దాలుగా పాలకులు మారుతున్న వారి అవినీతిపై నిత్యం ప్రకటనలు రావడం తెలు కుట్టిన దొంగలు లాగా పాలకులు వ్యవహరించడం మాజీ మావోయిస్టుల కోసం తిరిగి పాలకులు పాకులడటం గమనార్హం. మరోవైపు నేరాల నియంత్రణకు, శాంతి భద్రతల పరిరక్షణకు జిల్లాలో ఎక్కడికక్కడ అత్యధునాతన విదేశీ పరికరాలను వాడుతున్న పోలీస్ శాఖ కోల్ బెల్ట్ కరపత్రాల ముఠాను నేటికి కనిపెట్టి అరెస్ట్ చేయకపోవడం పట్ల పాలకుల ప్రమేయం ఉందనే అనుమానాలు నల్ల నేలలో వ్యక్తమవుతున్నాయి.


భారతకమ్యూనిస్టుపార్టీ (మావోయిస్టు)
సింగరేణి కోల్‌బెల్ట్ కమిటి
పత్రిక ప్రకటన
తేది : 31-10-2024



# ప్రజావాణికి వెల్లువెత్తిన వినతులు

- అర్జీలు స్వీకరించిన డా.చిన్నారెడ్డి
- మొత్తం 471 దరఖాస్తులు సమర్పణ

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**
మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్ లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 471 దరఖాస్తులు అందాయి. బీసీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 156, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కు సంబంధించి 87, విద్యుత్ శాఖ కు సంబంధించి 75, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 50 ప్రవాసి ప్రజావాణికి సంబంధించి 04, ఇతర శాఖలకు సంబంధించి 99 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డా.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఈ కార్యక్రమంలో పాల్గొన్ని దరఖాస్తులు స్వీకరించారు. ప్రజాభవన్ కు వచ్చిన వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.



# డీటీలకు కొత్త డ్యూటీ!

మొదటిపేజీ తరువాయి..
అభిప్రాయంలో ప్రభుత్వం ఉంది. వారు తీసుకున్న నిర్ణయాలపై అభ్యంతరాలు ఉంటే అప్పీల్ చేసుకునే వ్యవస్థను కూడా అందుబాటులోకి తీసుకురావాలని ప్రభుత్వం భావించింది. అప్పిలేట్ అధికారాలను కలక్టర్ లేదా జేసీ పరిధిలో పెడుతున్నట్లు తెలిసింది. ఈ మేరకు పాత రెవెన్యూ విధానం లో ఉన్నట్లు జాయింట్ కలక్టర్ల వ్యవస్థను పునరుద్ధరించే యోచనలో ప్రభుత్వం ఉంది. అందులో భాగంగానే ఇటీవల సుమారు 40 మంది స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలక్టర్లకు సెలక్షన్ గ్రేడ్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పీల్ 1 ఆర్డీవో పరిధిలో, అప్పీల్ 2 జేసీ లేదా కలెక్టర్ పరిధిలో ఉండాలని తహశీల్దార్లు కోరుతున్నప్పటికీ కొత్త చట్టంలో అప్పీల్ అధికారాన్ని కలక్టర్/జేసీ పరిధిలో ఉంచేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిసింది. కాగా, కొత్త చట్టం ప్రకారం వీలునామాలు, వారసత్వ పంపకాల విషయంలో తహశీల్దారు పరిధిలో విచారణ తప్పనిసరి. విచారణ లేకుండా మ్యుటేషన్‌కు అవకాశం లేదు. ప్రస్తుత చట్టం ప్రకారం మ్యుటేషన్‌కు ముందు విచారణకు అవకాశం లేదు. అలాగే.. రైతులు ఎదుర్కొంటున్న పాస్ పుస్తకాల సమస్య, సర్వే, సవరణల కోసం చేసుకునే దరఖాస్తులో పొరపాట్లు ఉంటే తిరస్కరించడం వంటి 45 రకాల సమస్యలకు కొత్త చట్టం ద్వారా పరిష్కారాలు చూపనున్నారు. రాష్ట్రంలో 10,894 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ప్రతి గ్రామంలో దాదాపు 200 మంది రైతులకు భూసమస్యలున్నాయి. వాటిని పరిష్కరించడంతోపాటు ఇంటి స్థలాలకు హక్కు పత్రాలు, భూదార్ జారీ అనే రెండు కొత్త అంశాలను కొత్త చట్టం ద్వారా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలి దశలో ధరణిలో ఉన్న లోపాలను సవరించి అనంతరం శాస్త్రీయ పద్ధతిలో తాత్కాలిక భూఆధార్ కార్డులు మంజూరు చేస్తారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా జియోఫెన్సింగ్ ఏర్పాటు చేసి భూదార్ కార్డులు ఇస్తే దేశంలో ఆ ఘనత సాధించిన తొలి రాష్ట్రం తెలంగాణ అవుతుంది. దీనివల్ల గ్రామాల స్థాయిలో హక్కుల రికార్డు తయారు అవుతుంది. 1948లో అమల్లో ఉన్న ఖాస్రా పహాణీ మళ్లీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ ఏర్పాటు గురించి కూడా కొత్తచట్టంలో పొందుపరిచారు. గ్రామస్థాయి రెవెన్యూ ఉద్యోగుల నియామకం,అందుకు సంబంధించిన విధివిధానాలపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది.

**సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష**
మ్యుటేషన్‌ను నిలిపివేసే అధికారం తహశీల్దార్ల చేతిలో పెడితే ఉద్దేశ పూర్వకంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తారనే అభ్యంతరాలు వ్యక్తమైన నేపథ్యంలో మ్యుటేషన్ ఆపివేస్తూ నిర్ణయం తీసుకుంటే అందుకు గల కారణాలను రాత పూర్వకంగా సంబంధిత అధికారులు తెలపాల్సి ఉంటుందని కొత్త చట్టం లో పేర్కొన్నారు. కాగా ఈ కొత్త చట్టంపై సీఎం రేవంత్‌రెడ్డి సోమవారం ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిసింది. శీతాకాల అసెంబ్లీ సమావేశాల్లో కొత్త ఆర్వోఆర్ చట్టాన్ని ఆమోదించి, అమల్లోకి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది.

# యాదాద్రిలో సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..
కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,శ్రీనివాసరాజు ఎమ్మెల్యేలు,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్ రావు,జిల్లా కలక్టర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**మంత్రులు స్వాగతం**
నల్లగొండ పర్యటనలో భాగంగా హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో యాదగిరిగుట్టకు చేరుకున్న ముఖ్యమంత్రికి, యాదగిరిగుట్ట హెలిప్యాడ్ వద్ద మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో పాటు స్థానిక నేతలు సాదర స్వాగతం పలికారు. హెలిప్యాడ్ నుంచి ప్రెసిడెన్షియల్ సూట్‌రూమ్‌కి సీఎం చేరుకున్నారు. అనంతరం విష్ణు పుష్కరిణి చేరుకుని అంజలి ఘటించారు. అక్కడ నుంచి సంప్రదాయ దుస్తుల్లో ఆలయానికి



చేరుకున్నారు. ముందుగా అఖండ దీపారాధనను దర్శించుకుని దీపం వెలిగించి పూజలు చేశారు. ఆయన వెంట మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి తుమ్మల, పొన్నం, కొండా సురేఖ ఉన్నారు.

# సీఎం సిన్మా వేరే!

మొదటిపేజీ తరువాయి..
నడుము వంకరతో పుడితే వాళ్లను ఇంట్లో మంచానికి కట్టేసి తల్లులు పనులకు వెళ్తున్నారని వాళ్ల దుఖం నీకు పట్టట్లేదా? అని ప్రశ్నించారు. మూసీ పునరుజ్జీవం చేసి తీరుతాం. 2025 నూతన సంవత్సరం వాడపల్లి నుంచి హైదరాబాద్ వరకు కదం తొక్కుతాం. మూసీ నది ప్రక్షాళన చేపడుతాం.బిల్లా,రంగాలు రావాలి. వద్దంటే నల్లగొండ ప్రజలు మీ నడుంకు రాయి కట్టి మూసీ నదిలో వదులుతారు. నడుస్తామన్న హరీశ్ రావు మీ సవాల్ ని స్వీకరిస్తున్నా. వాడపల్లిలో కలిసే వద్ద పాదయాత్ర మొదలవుతుంది. జస్ట్ ఇది ట్రైలర్ మాత్రమే! అసలు సినిమా ముందల ఉందన్నారు.



# 36,468 మంది త్యాగం మరువలేనిది

మొదటిపేజీ తరువాయి..
తర్వాత ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడానికి భారతదేశం అనేక చర్యలు చేపట్టిందని ముఖ్యంగా జీరో టాలరెన్స్ పట్ల ప్రపంచ దేశాలు అభినందనలు తెలుపుతున్నాయి అని గుర్తుచేశారు. ఆగస్ట్ 2, 2019న, ఎన్ఐఏ చట్టానికి సవరణలు చేశామని కొత్త నేరాలను జోడించి, విదేశీ అధికార పరిధిని ఏర్పాటు చేసినట్లు విదేశాలలో కూడా దర్యాప్తులు చేయడానికి ఎన్ఐఏని అనుమతించిందని పేర్కొన్నారు. ఆగస్టు 14, 2019న, యు ఎ పి ఎ కి సవరణలు కూడా చేశామని, ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు మరియు వ్యక్తులను, సంస్థలను ఉగ్రవాదులుగా పేర్కొనడానికి అధికారులకు అధికారం ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. జిహాదీ ఉగ్రవాదం నుంచి ఈశాన్య, వామపక్ష తీవ్రవాదం, నకిలీ కరెన్సీ, మాదక ద్రవ్యాల వరకు పలు రకాల చర్యలతో 25 పాయింట్ల సమగ్ర ప్రణాళికను రూపొందించినట్లు తెలిపారు. ఇంటెలిజెన్స్ ఆధారంగా సెంట్రల్ డేటాబేస్ కూడా రూపొందించబడిందని అనేక డేటాబేస్లను అభివృద్ధి చేశామని, ఇవి ఉగ్రవాదాన్ని నిర్మూలించే ప్రయత్నాలకు ప్రయోజనం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. 15కి పైగా సంస్థలను తీవ్రవాద సంస్థలు మరియు చట్టవిరుద్ధమైన సంఘాలుగా ప్రకటించామని, తాజాగా మరో ఏడు సంస్థలను కూడా ఉగ్రవాద సంస్థలుగా గుర్తించామని తెలిపారు. 2014 నుంచి దేశంలో పెద్దగా తీవ్రవాద ఘటనలేమీ జరగలేదని గత పదేళ్లలో ఉగ్రవాద ఘటనలు 70% తగ్గాయని గతం కంటే ఎక్కువ ఫలితాలు సాధించామని పేర్కొన్నారు. యుఎపిఎ కింద కేసులను ఎన్ఐఎ దర్యాప్తు చేసి దాదాపు 95% శాతం విజయవంతంగా పూర్తి చేసిందని తెలిపారు. ఉగ్రవాదం అపరిమితమైన మరియు అదృశ్య శత్రువు అని, దానిపై యుద్ధంలో విజయం సాధించాలంటే యువ అధికారులను అవసరమైన సాంకేతిక సాధనాలతో సన్నద్ధం చేయాలని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాదంపై పోరులో విజయం సాధించాలంటే, పూర్తి ప్రభుత్వ విధానం అవసరమని సమీకృత కార్యాచరణ వ్యవస్థను రూపొందించాలని అన్నారు. రాష్ట్ర స్థాయిలోని పోలీస్ స్టేషన్ల నుండి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కార్యాలయాల వరకు ఒక సమన్వయ విధానాన్ని తప్పనిసరిగా పాటించాలని. అధికారులు ఉద్యోగులు తెలుసుకోవాలి అనే విధానం నుండి డ్యూటీ టు షేర్ విధానానికి మారాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఉగ్రవాదం పై అన్ని రాష్ట్రాలు తమ పోరాటంగా భావించాలని అమిత్ షా కోరారు. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో 36,468 మంది పోలీసులు, సైనికులు దేశ భద్రతలో, అంతర్గత భద్రతలో, సరిహద్దుల రక్షణ కోసం అత్యున్నత త్యాగం చేశారని వారి త్యాగాలే మనందరం అనుభవిస్తున్న స్వేచ్ఛ వాయువులు అని అన్నారు.

# బందోబస్తు గోవిందా!

మొదటిపేజీ తరువాయి..
చోటు చేసుకుంది. యాదాద్రిలో మంత్రి కొండా సురేఖ తోపులాటలో ఇరుక్కుపోయిన సంఘటన నెలకొంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం యాదాద్రికి చేరుకున్నారు. యాదగిరిగుట్ట ప్రధాన దేవాలయానికి చేరుకున్న సీఎం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకున్నారు. ఆపై ఆఖండ దీపారాధన చేశారు. సీఎం వెంట మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, విప్ బీర్ల ఐలయ్య ఉన్నారు. అయితే ముఖ్యమంత్రి యాదాద్రి పర్యటన సందర్భంగా పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు అక్కడకు చేరుకున్నారు. సీఎంను చూసేందుకు ఎగబడ్డారు. వారిని నిలువరించేం దుకు పోలీసులు తీవ్రంగా శ్రమించారు. ఈ క్రమంలో తూర్పు గోపురం వద్ద పోలీసులు, కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకుంది. అదే సమయంలో మంత్రి సురేఖ కూడా తూర్పుగోపురం వద్దకు వచ్చారు. అంతలోనే తోపులాట చోటు చేసుకోవ దంతో మంత్రి కూడా అందులో ఇరుక్కుపోవాల్సి వచ్చింది. ముందుకు, వెనక్కి వెళ్లలేక తోపులోటలో కాసేపు మంత్రి విలవిల లాడిపోయారు. చివరకు ఎలాగోలా పోలీసులు మంత్రి సురేఖను అక్కడి నుంచి బయటకు తీసుకువచ్చారు. పోలీసులు, కార్య కర్తల మధ్య తోపులాటతో కాసేపు అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటు చేసుకుంది. మొత్తానికి కార్యకర్త లను అదుపు చేయడంలో పోలీసులు సక్సెస్ అయ్యారు.



# రావుగారు రెడీ!

మొదటిపేజీ తరువాయి..
ఈ కేసులో చోటు చేసుకున్న పరిణామాలను వివరంచినట్లు సమాచారం. ఇక, ఈ వార్త బయటకు రావటంతో పొలిటికల్‌గా టెన్షన్ మొదలైంది. ఇదే అంశం పైన ఇప్పటికే కేటీఆర్ సైతం స్పందించారు.

**జైల్లో ఉంచాలనుకుంటే తాను సిద్ధం : కేటీఆర్**
తాను రాష్ట్ర ప్రభుత్వం నుంచి హైదరాబాద్ బ్రాండ్ ప్రమోషన్ కోసం ఆ మొత్తాన్ని చెల్లించానని ఓపెన్‌గా చెప్పుకొచ్చారు. రేవంత్ ప్రభుత్వం తనపైన కక్ష సాధింపులో భాగంగా అరెస్ట్ చేసి రెండు లేదా మూడు నెలలు జైలులో ఉంచాలని అనుకుంటే తాను సిద్ధమని స్పష్టం చేసారు. జైలులో యోగా చేసి బయటకు వచ్చి పాదయాత్ర ప్రారంభిస్తానని వెల్లడించారు. తాజాగా కేటీఆర్ వరుస ట్వీట్లు చేసారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నట్లుగా పేర్కొన్నారు. విచారణ సంస్థలకు స్వాగతం పలుకుతానని వ్యాఖ్యానించారు. రేవంత్‌కు జన్మదిన శుభాకాంక్షలు చెప్పారు. ఇక, కేటీఆర్ పైన వ్యూహాత్మకంగానే రేవంత్ అడుగులు వేసస్తున్నట్లు కాంగ్రెస్ నేతల్లో చర్చ జరుగుతోంది.

**రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు?**
శనివారం రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు ఉంటాయని నేతలు అంచనా వేస్తున్నారు. నాడు కేటీఆర్ ఆర్థిక శాఖ అనుమతి లేకుండా రూ 55 కోట్లను కేటీఆర్ ఒక విదేశీ సంస్థకు బదిలీ చేయించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. ఇదే



అంశంలో అప్పటి పురపాలక శాఖ స్పెషల్ సీఎస్ అర్వింద్ కుమార్ పై చర్యలకు అనుమతి కోరగా ప్రభుత్వం అంగీకరించినట్లు తెలుస్తోంది. తాజాగా కేటీఆర్ సైతం ఇందులో అర్వింద్ కుమార్ కు ఎలాంటి సంబంధం లేదన్నారు. ప్రభుత్వానికి కొన్ని ప్రత్యేక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని అదే జరిగిందని చెప్పారు. కేటీఆర్ తాను అరెస్ట్ కు సిద్ధమని చెబుతున్న ఈ సమయంలో రేవంత్ ఏం చేయబోతున్నారు? ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయనేది ఉత్కంఠగా మారుతోంది.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు శనివారం 9-11-2024 05



# ఫ్రైడే డ్రై డే, క్యాన్సర్, సీజనల్ డిసీజెస్‌లపై అవగాహన కార్యక్రమం

**పెద్ద దోర్నాల నీలగిరి వార్త, నవంబర్ 8.**

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం కొర్రపోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, దోర్నాల సబ్ యూనిట్ పరిధిలోని గంటవానపల్లె గ్రామంలో సీజనల్, డిసీజెస్, ఫ్రైడే డ్రై డే, క్యాన్సర్ వ్యాధిలపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. సి.హెచ్. రమేష్ బాబు,మలేరియా సూపర్వైజర్ కందుల. ఇజ్రాయేలు., కొర్రపోలు సూపర్వైజర్ రాఘవేంద్రరావు లు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డేపాటించాలని కోరారు.కూలర్లు, టైర్లు, కొబ్బరి బోండాలలో, ఫ్రిజ్జులలో నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని ప్రజలకు సూచనలు సలహాలు ఇచ్చారు. కాచి చల్లార్చి వడపోసిన నీటిని త్రాగాలన్నారు. మలేరియా,డెంగ్యూ, చికెన్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపులు, బోదకాలు వ్యాధులు రాకుండా ఉండాలంటే పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలను కోరారు. ఎం. ఎల్. హెచ్పి.పి.- ఏ. బాల గురవమ్మ మాట్లాడుతూ యూనివర్సల్ క్యాన్సర్ అవగాహన, మరియు స్క్రీనింగ్, కార్యక్రమము సందర్భంగా పొగాకు,మద్యం సేవించుటం మానుకోవాలని అన్నారు. వాటి ద్వారా వచ్చు క్యాన్సర్ ను నివారించవచ్చు అనిఅన్నారు. క్యాన్సర్ శరీరంలో ఏ...భాగమున కూడా రావచ్చునని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎన్.ఎం, ఆశ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నగర నాయి బ్రాహ్మణ అధ్యక్షులుగా పోటీ చేయనున్న యలమందల జగదీష్

**నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలి మంత్రి పొంగులేటి.**



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, నవంబర్ 8:**

నగర నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడుగా పోటీ చేయుచున్న యలమందల జగదీష్ శుక్రవారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగలేటిని వందమందితో కూడిన భారీ బైక్ ర్యాలీతో వెళ్లి మర్యాద పూర్వకంగా కలిసి ఆశీర్వాదం పొందారు. మంత్రి పొంగులేటి అభినందనలు తెలియజేస్తూ నా సహాయ సహకారాలు ఉంటాయి అని ఎల్లపుడూ మీకు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. అనంతరం నా సోదరుడు యలమందల జగదీష్ ను గెలిపించాలని యావత్ ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సోదరులకి మంత్రి పొంగులేటి సూచించారు కార్యక్రమంలో ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు, గుండ్లపల్లి శ్రీనివాస్, నంద్యాల రాము, సురభి సైదులు, శ్రీరాముల విజయ్, అద్దంకి పాపారావు, సంఘ సభ్యులు సురభి సందీప్, గాద శ్రీనివాస్, సింధూర నరసింహారావు, శ్రీరామ సైదులు, ఎలమందల కోటయ్య, జూలూరి హరీష్, ఎలమందల శ్రీను, గుండ్లపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆర్జేసి కృష్ణ జన్మదిన వేడుకలు



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 8:**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ఎస్.బి. ఐ.టి, ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ జన్మదిన వేడుకలను శుక్రవారం ఖమ్మం లో ఘనంగా నిర్వహించారు.తొలుత కృష్ణ దంపతులు స్థానిక శివాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఆర్జేసి కళాశాలలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేశారు.అనంతరం పలు పార్టీల నాయకులు,విద్యా సంస్థల యజమానులు,ప్రజా సంఘాల నాయకులు కృష్ణ నీ కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్జేసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఏ. లింగయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. లక్ష్మీపతి,ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్,బిఆర్ ఎస్ నాయకులు యర్రా అప్పారావు, డి.రవినాయక్, బొజెడ్ల రాంమోహన్, ప్రవేట్ డిగ్రీ కళాశాలల సంఘం అధ్యక్షులు మద్ది ప్రభాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు కిరణ్ ,మున్నూరుకాపు సంఘం నాయకులు మాటేటి రవి,పసుపులేటి వెంకట్,బిఆర్ఎస్ యువజన విభాగం నగర ప్రధాన కార్యదర్శి మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**నవాబుపేట్ మండలం కార్యాలయంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య**



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబు పేట్ మండలం**

నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య ఆధ్వర్యంలో ఘనంగా .తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి యనుమల. రేవంత్ రెడ్డి కి జన్మదినం సందర్భంగా ఘనంగా వేడుకలు నిర్వహించారు చేవెళ్ల నియోజకవర్గం నవాబుపేట కాంగ్రెస్ కార్యాలయంలో రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ శ్రేణులతో కలిసి జరుపుకున్నారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూ... తెలంగాణ అభివృద్ధిలో ఆరు గ్యారెంటీలు, ఆర్ ఆర్ ఆర్, ఫోర్త్ సిటీ ఎంతో దోహదపడుతాయన్నారు.వాటి అమలుకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఇవ్వాలని భగవంతుని కోరుకున్నారు .హైడ్రా, మూసీ పునర్జీవం కార్యక్రమాలతో పర్యావరణ పరిరక్షుడిగా మారిన రేవంత్ , మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని మేడిపల్లి వెంకటయ్య ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకటరెడ్డి స్టేట్ యూత్ కాంగ్రెస్ జాయింట్ సెక్రటరీ గణపురం ప్రసాద్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తలారి శేఖర్ ఉపాధ్యక్షులు శివ ప్రసాద్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మల్లేశం లక్ష్మణ్ ,మహేందర్ రెడ్డి, అశోక్, జనార్ధన్ రెడ్డి , ప్రసాద్ ,ఏ మాణిక్ రెడ్డి , వసంత్ కుమార్ ,చిరంజీవి కుమార్, మల్లయ్య కాంగ్రెస్ నాయకులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# పేదలకు మంచి విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వం విద్యపై ఖర్చు**

**విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలి**

**రామన్నపేట పాఠశాలలో చిన్నారులకు సైకిళ్లు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి**






**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ -8:**

పేదలకు మంచి విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, కార్పొరేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ విద్యపై ఖర్చు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని రామన్నపేటలో పర్యటించారు. రామన్నపేట ప్రభుత్వ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 8 నుండి 10 వ తరగతి చదువుతున్న బాలికలకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో సైకిల్ లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 8 నుంచి 10వ తరగతి వరకు దూర ప్రాంతం నుంచి వచ్చి చదువుకునే బాలికల ఇబ్బందిపై జిల్లా విద్య శాఖ అధికారి సమాచారం అందించడంతో బాలికలు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఉచితంగా సైకిళ్లు పంపిణీ చేస్తున్నామనిహా అన్నారు. రామన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించే సైకిళ్లతో ఈ కార్యక్రమం చివరి దశకు చేరుకుందని, నేడు 62 సైకిల్ పంపిణీ చేస్తున్నామని తెలిపారు.హా పాఠశాలకు అవసరమైన కంప్యూటర్ ట్యూటర్ ను నియమించాలని, వేతనాల చెల్లింపుకు చర్యలు తీసుకుంటానని అన్నారు.హాప్రతి మండలంలో ఒక మోడల్ సైన్స్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. పాఠశాలలకు అవసరమైన ప్రతిపాదనలు అందిస్తే తన పరిధిలో వీలైనంతవరకు సహకారం అందజేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు అవసరమైన అదనపు తరగతుల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి త్వరలో నిధులు విడుదల చేస్తామని అన్నారు. ప్రస్తుతం 380 ఉన్న విద్యార్థుల సంఖ్య భవిష్యత్తులో 500 చేరితే పాఠశాలకు ఏమి కావాల్సి వచ్చినా చేసి పెడతాననిహామంత్రి అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు మంచి విద్య చదవాలనేదే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కార్పొరేట్ కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అందించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి ఖర్చు చేస్తుందని అన్నారు. నేలకొండపల్లి మండలంలో జిల్లా పరిషత్ పాఠశాలలో తక్కువ విద్యార్థులు ఉండడం గమనించానని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని మంత్రి జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ విద్య పట్ల విశ్వాసం కల్పిస్తేనే మన పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, సమ్మర్ హాలిడేలలో టీచర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, పిల్లలకు అవసరమైన వసతులు ప్రభుత్వ పాఠశాలలో కల్పించే బాధ్యత తాను తీసుకుంటానని అన్నారు.హాగ్రౌండ్ లెవెలింగ్ చేయించి చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లిదండ్రులు చాలా కష్టాలు పడి మనల్ని చదివిస్తారని, మన గురువులు, తల్లిదండ్రులు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడుతూ విద్యార్థులు చదువుకోవాలని, విద్య ద్వారా జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకొని బాగా స్థిరపడాలని మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో హాజిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాఠశాల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 14 నుంచి నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

**తడి, పొడి చెత్త సేకరణకు చెత్త బుట్టల పంపిణీ**

**పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు**

**మధిర మున్సిపల్ అధికారులతో సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి భట్టి మల్లు**



**ఖమ్మం(మధిర), నీలగిరి వార్త ప్రతినిధి నవంబర్ 8:**

భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు సందర్భంగా ఈ నెల 14న నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని ప్రారంభించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మధిరలోని తన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మధిర మున్సిపల్ కార్యకలాపాలపై అధికారులతో సమీక్షించారు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య నిర్వహణ, అభివృద్ధి పనులు, రూపొందించిన ప్రణాళికలు, తదితర అంశాలను మున్సిపల్ కమీషనర్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, మధిర మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ నిర్వహణ గణనీయంగా పెరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుకునేందుకు నేను నా మధిర క్లీన్ అండ్ గ్రీన్ అనే కార్యక్రమాన్ని వినూత్నంగా చేపట్టాలని, దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఈ కార్యక్రమం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందించేలా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టాలని, పట్టణ పరిధిలోని ప్రతి ఇంటికి తడి, పొడి చెత్త వేర్వేరుగా అందించేందుకు రెండు చెత్త బుట్టలను పంపిణీ చేయుటకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి చెత్త సేకరణ చేసి డంపింగ్ యార్డ్ కు తరలించాలని, మధిర పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచేందుకు అవసరమైన స్వీపింగ్ మిషన్ లు కొనుగోలు చేయాలని, పట్టణంతో పాటు మధిర అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మండల కేంద్రాల్లో పిచ్చి మొక్కల తొలగింపుకు ట్రీ కట్టర్, గ్రాస్ కట్టర్స్ కొనుగోలు చేయాలని ఉపముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. మధిర పట్టణంలో ఉన్న పబ్లిక్ టాయిలెట్స్ పరిశుభ్రంగా ఉంచడంతో పాటు అక్కడ పచ్చదనం ఉండేలా ఏర్పాట్లు చేయాలని, పట్టణంలోని ఖాళీ స్థలాలలో చెత్తాచెదారం లేకుండా సంబంధిత యజమానులకు అవగాహన కల్పించాలని సూచించారు. మధిర మున్సిపల్ పరిధిలో పారిశుధ్య వాహనాల కదలికలు తెలుసుకునేందుకు వీలుగా జిపిఆర్ఎస్ ట్రాకింగ్ ను కలెక్టర్ మొబైల్ కు కనెక్ట్ చేయాలని మున్సిపల్ కమిషనర్ కు ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. పట్టణానికి వచ్చే ప్రతి చోట పచ్చదనం ఉట్టిపడేలా పార్కులు ఏర్పాటు చేయాలని అన్నారు. పాత డంపింగ్ యార్డ్ కు వెళ్లే ఇంటర్నల్ రోడ్డు పనులు వెంటనే పూర్తి చేయాలని అన్నారు. మధిర మున్సిపాలిటీకి అధునాతన కార్యాలయ భవన నిర్మాణం ఉండేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. మధిర మున్సిపల్ రోడ్డు హద్దులు దాటి నిర్మాణాలు జరిగితే మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించాల్సి ఉంటుందని, మున్సిపల్ పరిధిలోని అన్ని కాలనీలలో వీధి దీపాలు వెలిగే విధంగా నిత్యం పర్యవేక్షణ చేయాలని, వరద ముంపు ప్రాంతాల్లో రోడ్ల పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ ఇరిగేషన్ డీఈ నాగబ్రహ్మయ్య, సంబంధిత అధికారులతో సమీక్షించి, మహాదేవపూర్ ఎత్తిపోతల పథకం పనులు జూన్ నాటికి పూర్తి చేయాలని, జాలిమడి ఎడమ, కుడి కాలువ పరిశీలన చేసి మరమ్మత్తులు ఏవైనా ఉంటే వాటి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, ఇరిగేషన్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మధిర, ఎర్రుపాలెం, ముదిగొండ తహశీల్దార్లు రాంబాబు, ఉషా శారద, సునీత ఎలిజబెత్, ఆర్ అండ్ బి అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# 20 కేజీల క్లోరల్ హైడ్రేట్ కిమికల్‌ను పట్టుకున్న జిల్లా టాస్క్ ఫోర్స్ అధికారులు

**జిల్లా ఎస్పీ .కె. నారాయణ రెడ్డి, ఐపీఎస్**






**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

నమ్మదగిన సమాచారం మేరకు జిల్లా టాస్క్ ఫోర్స్ కొండంగల్ పోలీస్ అధికారులు కొడంగల్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేస్తున్నా సమయంలో ఒక స్విఫ్ట్ కార్ అపకుండా వెళ్ళిపోతుండగా పోలీస్ అధికారులు ఆ వాహనాన్ని అపి ఆ వాహన డ్రైవర్ ను విచారించి గా అట్టి డ్రైవర్ పేరు అంబరపేట శ్రీకాంత్ గౌడ్, తండ్రి శ్రీనివాస్ గౌడ్, బషీరాబాద్ గ్రామం మరియు మండలం వికారాబాద్ జిల్లా అని తెలియజేయడం జరిగింది. వాహనంలో తనిఖీలు చేయగా అందులో కల్తీ కల్లు తయారీకి ఉపయోగించే క్లోరల్ హైడ్రేట్ 10 కేజీ లు స్వాధీనం చేసుకోవడం జరిగింది. నిందితుడిని విచారించగ తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే లక్ష్యంతో కల్తీ కల్లు తయారుచేసి విక్రాయించడం జరుగుతుంది. ఇట్టి కెమికల్ ను తను కర్ణాటక రాష్ట్రం చించోలికి చెందిన మేఘనాథ్ గౌడ్, బషీరాబాద్ మండలం వాస్తవ్యుడు అయిన నగేష్ గౌడ్ దగ్గర కొనడం జరుగుతుంది అని తెలియజేయడం జరిగింది. మేఘనాథ్ గౌడ్ ను అదుపులోకి తీసుకోని విచారించగా అతను చితపూర్ కు చెందిన ఉష్ణయ్య గౌడ్ దగ్గర ఇట్టి కిమికల్ ను కొనడం జరుగుతుంది అని తెలిపినాడు.మేఘనాథ్ గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు, ఉష్ణయ్య గౌడ్ దగ్గరి నుండి 5 కేజీలు క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది. మొత్తం ఇట్టి కేసులో సుమారు 60,000 రూపాయల విలువగల 20 కేజీ ల క్లోరల్ హైడ్రేట్ ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

మరియు ఇట్టి కేసులోని నిందితులపైన కొడంగల్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ చేయడం జరిగింది.

ఇట్టి క్లోరల్ హైడ్రేట్ కిమికల్ కలిపి తయారు చేసిన కల్లును సేవించడం వలన సేవించిన వ్యక్తులకు మత్తు కల్గించడమే కాకుండా, మెదడు, ఇతర శరీర బాగాల మీద ప్రభావం చూపి అనారోగ్యం కల్పించడం జరుగుతుంది. ఇట్టి కల్తీ కల్లును ఒక సారి సేవించిన వారికీ ఇది ఒక డ్రగ్ లాగ అలవాటుపడి దానికే బానిస అయిపోతారు. దయచేసి ప్రజలు ఇట్టి కల్తీ కల్లు పైన అవగాహనా ఏర్పాటు చేయనుకోని ఎవరుకూడ కల్తీ కల్లును చెవించవద్దు అని ఎక్కడైనా కల్తీ కల్లుకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

జిల్లాలో ఎవరైనా ఇట్టి కెమికల్ ను ఉపయోగించి కల్తీ కల్లు తయారు చేసిన, గంజాయి లాంటి మత్తు పదార్థాల వ్యాపారం చేసిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మత్తు పదార్థాల వ్యాపారాలు, కల్తీ వ్యాపారాలు, అక్రమ రవాణా లు , అసాంఘిక కార్యకలాపాలు చేస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. టాస్క్ ఫోర్స్ అధికారులతో జిల్లా వ్యాప్తంగా నిఘా పెట్టడం జరుగుతుంది అని జిల్లా ఎస్పీ తెలియజేయడం జరిగింది.

# ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





**జహీరాబాద్ , నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని జహీరాబాద్ పట్టణం లోని ఐబి గెస్ట్ హౌస్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి ముఖ్య మంత్రి రెవంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జహీరాబాద్ పట్టణ అద్యక్షుడు కండెం నర్సింహులు, మొగుడంపల్లి మండల అధ్యక్షులు మక్సుద్, కోహీర్ మండల అధ్యక్షులు రామలింగారెడ్డి, జహిరాబాద్ పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 11న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల పెండింగ్ పీఫ్, ఈఎస్ఐ సమస్యపై కలెక్టర్‌కి ఫిర్యాదు




**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**

జహీరాబాద్ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికుల పెండింగ్ పిఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమచేయాలని, పీఎఫ్ విత్ డ్రా సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో ఈనెల 11నా కలెక్టర్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ అన్నారు. శుక్రవారం ధర్నా సందర్భంగా మహిపాల్ మాట్లాడుతూ గత అనేక సందర్భాల్లో పి.ఎఫ్ విత్ డ్రా సమస్యపై ఆందోళన నిర్వహించిన పరిష్కరించకుండా, డబ్బుల్ని జమ చేయకుండా నిలక్షంగా వ్యవహరించడం సరింది కాదని, తక్షణమే పెండింగ్లో ఉన్న పీఎఫ్ ఈఎస్ఐ డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం అయ్యే వరకు ఈ ఆందోళన కొనసాగుతుందని అన్నారు. తక్షణమే అధికారులు స్పందించి సమస్యను పరిష్కారం చెయ్యాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ (సీఐటీయూ)నాయకులు కామయ్య, యశోద, మోహన్, చంటి, కాంతమ్మ, నాగమ్మ, తదితరులున్నారు.

# పోచమ్మ తల్లి గ్రామ ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

- సిద్దులూరులో పోచమ్మతల్లి విగ్రహం ప్రతిష్ఠాపన
- 8 జంటలతో యజ్ఞం
- సిద్దులూరు గ్రామ పెద్దలు ప్రజలు



**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

యాదేవి సర్వభూతేషు దుర్గారూపేణ సంస్థితా నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమోనమః. స్వస్తిశ్రీ చాంద్రమాన శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక మాస శుద్ధ సప్తమి 2024 నవంబర్ 8 శుక్రవారం ఉదయం 10.45 గంటలకు అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున ప్రతిష్ఠాపన కార్యక్రమం జరిగింది. అఖండ దీపారాధన, మహాగణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచన, మాతృకా పూజ, మండపారాధన, ఊరేగింపు, అగ్ని ప్రతిష్ఠాపన, జలాధివాసం, హెూమాది మొదలగు కార్యక్రమాలు జరుగును. శుక్రవారం ఉత్తరాషాఢ, నక్షత్రయుక్త, అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తమున యంత్ర ప్రతిష్ఠాపన, పూర్ణాహుతి, మహామంగళ హారతి, తీర్థ ప్రసాద వితరణ జరుగును. యజ్ఞంలో పాల్గొన్న జంటలు మాజీ సర్పంచ్, ఎంపిటిసి బేగరి అనంతయ్య, నీలమ్మ. గంగ్యాడ పర్మయ్య పార్వతమ్మ. మీనేపల్లి గోపాల్ సువర్ణ. బేగరి హనుమంతు అనసూయ. బేగరి ఆనందం అరుణ. బేగరి గోపాల్ మమత. గంగ్యాడ సుధాకర్ మాధవి. బేగరి రామచంద్రయ్య యాదమ్మ. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బేగరి సంగయ్య బేకరీ కృష్ణయ్య గంగాడ శ్రీనివాస్ కుమార్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ఆన్ లైన్ గేమ్స్ వ్యసనాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు దొంగలు అరెస్టు

**రామ్ మోహన్ రెడ్డి, జహీరాబాద్ డీస్పీ వెల్లడి**



**జహీరాబాద్ నీలగిరి వార్త 08:**

ఆన్లైన్ గేమ్స్ లకు అలవాటు పడి డబ్బులు సరిపోక తాళాలు వేసిన ఇళ్లలోకి వెళ్లి చోరీలకు పాల్పడుతున్నా ముగ్గురు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి 12 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే 16 తులాల బంగారు నగలను, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని రిమాండు కు తరలించినట్లు జహీరాబాద్ డీస్పీ రామ్ మోహన్ రెడ్డి వెల్లడించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం సీఐ ఎస్. శివ లింగం, ఎస్ ఐ ఎం.కాశీ నాథ్ లతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి చోరికి సంబందిన వివరాలు వెల్లడించారు. వారు తెలిపిన వివరాల ప్రకారం సంగారెడ్డి జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఉత్తర్వులు ప్రకారము సీఐ ఎస్ శివలింగం, ఎస్ఐ లు, జహీరాబాద్ టౌన్ ఎం. కాశీనాథ్, చిరాగ్ పల్లి ఎస్ ఐ రాజేందర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బందిలతో పస్తాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద వాహనాలు తనఖీ చేస్తున్న క్రమంలో మోటార్ సైకిల్ పై వస్తున్న ముగ్గురు



వ్యక్తులను ఆపి విచారించగా వారి పేర్లు 1.ముస్తాక్, హాతీ 'బి ' గ్రామం 2.సిరిసిగి మహేష్, హాతీ 'బి ' గ్రామం 3.గాజుల పవన్ రెడ్డి, హాతీ 'బి ' గ్రామం అని తెలిపినారు. వారిని విచారించగా మేము ఆన్లైన్ గేమ్స్ లకు అలవాటుపడి డబ్బులు సరిపోక తాళ్ళులు వేసిన ఇండ్లలో తలుపులు పగులగొట్టి దొంగతనం చేసి దొరికిన బంగారు ఆభరణాలు మరియు వెండి అమ్మి వచ్చిన డబ్బుతో ఆన్లైన్ గేమ్స్ ఆడినామని తెలిపారు. అదేవిదంగా గోడిగార్ పల్లి గ్రామంలో మరియు ఇటీవల జహీరాబాద్ పట్టణములోని వెంకటేశ్వర కాలనిలో తాళ్ళం వేసిన ఇంట్లో మేము ముగ్గురం కలిసి ఇంటి తాళ్ళం, బీరువా తాళ్ళం పగుల గొట్టి బీరువాలోని బంగారు ఆభరణాలు దొంగతనం చేసినరాని ఒప్పుకోన్నారని తెలిపారు. దింతో వారి నుండి 12 లక్షల 50 వేల రూపాయల విలువ చేసే 16 తులాల బంగారు నగలను, ఒక మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తునట్లు వారు పేర్కొన్నారు. ఈ కేసులు చాకచక్యంగా వ్యవహరించిన జహీరాబాద్ పట్టణ సీఐ శివ లింగం, ఎస్ ఐ కాశీ నాథ్ మరియు హెడ్ కానిస్టేబుల్స్ నర్సింలు ఎం. జైపాల్, పి. నర్సింలు, పోలీస్ కానిస్టేబుల్ మహమ్మద్ అస్లం లను డీస్పీ రాం మోహన్ రెడ్డి ప్రశంసించి నగదు రివార్డుని అందించారు.

# అన్నదానం మహాదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

**అన్నదాతా సుఖీభవ**



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

దాతల సహకారంతో ట్రస్ట్ ఆధ్వర్యంలో 1294 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ముందు రాజన్న భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా కీ.శే.ఉప్పుల శ్రీరాములు కుటుంబ సభ్యులు కూతురి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కుంభం పద్మ సత్తయ్య నీలగిరి



వార్త రిపోర్టర్ మీడియా మిత్రులు చిలుక కావ్య దేవదాస్ దంపతులు శాశ్వత దాతలుగా జువ్వాడి స్నేహలత వెంకటేశ్వరరావు ప్రతాప స్వప్న సంపత్ నగుబోతు రవీందర్ జ్యోతి గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాల చందర్ రాజు రామడుగు శ్రీలత కుమారులు కోడళ్లు ప్రజ్ఞ శరత్ చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర ఉన్నారని ట్రస్టు నిర్వాహకులు తెలియజేశారు.అన్నదాన కార్యక్రమానికి శాశ్వత సభ్యత్వం పొందాలి అనుకునే అన్నదాతలు ట్రస్టు సభ్యులను గాని ట్రస్టు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మహేష్ కోరారు.నేటి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నక్క వేణు, సగ్గు రాహుల్, ఉప్పుల రవిప్రసాద్ మరియూ ఉప్పుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో**

**నీలగిరి వార్తా వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల.రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్. అర్థ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వికారాబాద్ రైల్వే స్టేషన్ వద్ద అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి అనంతరం ప్రజలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది . ఈ సందర్భంగా నాయకులందరూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మీడియా ద్వారా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మునిసిపల్ చైర్పర్సన్ మంజుల రమేష్, మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్, డి సి సి బి డైరెక్టర్ కిషన్ నాయక్,



మాజీ మున్సిపల్ చైర్మన్, విశ్వనాథం సత్యనారాయణ, రాజీవ్ గృహకల్ప కౌన్సిలర్. జై దు పల్లి మురళి, రెడ్యానాయక్, కౌన్సిలర్ చందర్ నాయక్, సర్పరాజ్, కౌన్సిలర్ గోవర్ధన్ రెడ్డి, మల్లికార్జున్ గౌడ్, చాపల శ్రీనివాస్ ముదిరాజ్ ,మోముల రాజ్ కుమార్, జగ్గారి వెంకట్ రెడ్డి, తిమ్మని శంకర్ ,అసిఫ్ , ఖలీల్, దోమ శ్రీధర్, సుధాకర్ గౌడ్, నరేందర్, విజయ్ కుమార్, కావలి వసంత్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# 17 వ వార్డులో రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:**

సూర్యాపేట పట్టణం 17వ వార్డు చింతలచెరువు నందు ఎస్సీ కాలనీలో కనుక వెంకటమ్మ ఇంటి నుండి బొజ్జ వెంకన్న ఇంటి వరకు, కాంతమ్మ ఇంటి నుండి కనుక హేబేలు ఇంటి వరకు గల నూతనంగా మంజూరైన సీసీ రోడ్లకు ఐదు లక్షల నిధులతో శంకుస్థాపన కార్యక్రమం చేసిన కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహాజన్ మాట్లాడుతూ నూతన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 11 నెలల తర్వాత మొట్టమొదటిసారిగా ఒక అభివృద్ధి కార్యక్రమానికి వార్డు లో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారని అన్నార. గత 14 నెలలుగా మున్సిపాలిటీకి రావలసిన పట్టణ ప్రగతి నిధులు విడుదల రాష్ట్ర ప్రభుత్వం నుండి రావటం లేదని వాటిని తీసుకురావడంలో కలెక్టర్ చొరవ చూపించి డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తో మరియు, మున్సిపల్ ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లి వీలైనంత త్వరగా నిధుల విడుదల చేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వారి వెంట మాజీ కౌన్సిలర్ వేల్పుల సుధాకర్, వార్డు పెద్దలు రేగట్టి సైదులు, మామిడి శెట్టి అంజయ్య, వేల్పుల ప్రభాకర్, కనుకు మారయ్య, కనుకు హేబేలు మరియు మున్సిపాలిటీ డిఇ సత్యా రావు, ఏఈ తిరుమలేష్, సివిల్ అసిస్టెంట్ రేగట్టి భార్గవ్ , వార్డు యువకులు శివరాత్రి శంకర్, నన్నెపంగ కళ్యాణ్ మహిళలు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి పేరు మీద పూజలు

**సుపరిపాలన అందించాలని ఆకాంక్ష**



**జహీరాబాద్ నీలగిరి వార్త 08**

: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని బర్దిపూర్ గ్రామం లోని దత్తక్షేత్రంలో దత్తగిరి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైదిక పాఠశాల విద్యార్థులు ముఖ్యమంత్రి గోత్రనామాలపై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని గణపతి పూజ, ద్వాదశ జ్యోతిర్లింగాలకు రుద్రాభిషేకం, దత్తాత్రేయ స్వామి వారికి పాదపూజ మహా మంగళారతులు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుపరిపాలన అందించాలని ఆశ్రమం పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వర స్వామి ఆకాంక్షించారు.

# యేన్నెపల్లి ప్రాథమిక పాఠశాలలో పుస్తకాల పంపిణీ

**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగ్గరి వెంకట్ రెడ్డి**





**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జగ్గరి వెంకట్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎన్నేపల్లిలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ, సిఎం జన్మదినం సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. సిఎం రేవంత్ రెడ్డి స్థాయికి ఎదిగేలా కష్టపడి ఇష్టంతో చదవాలని హితవు పలికారు. ఏకాగ్రతతో చదవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరుదైన వ్యాధిని గుర్తించి వైద్యం అందించి ప్రాణాలు కాపాడిన డాక్టర్

**సూక్ష్మ సమస్యను గుర్తించిన డాక్టర్ టీ. ఆనంద్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి**



ఓ పాపకు కడుపులో నొప్పి రావడంతో వైద్యులకు చూపించగా సాధారణంగా వచ్చే కడుపు నొప్పులు అని చెప్పి మందులు ఇచ్చారు 10 రోజులైనా తగ్గకపోవడంతో హైదరాబాదులో డాక్టర్లకు చూయించగా స్కానింగ్లో నార్మల్గానే ఉంది అయినా నొప్పి తగ్గకపోవడంతో వైద్యుల సూచనల మేరకు కిడ్నీ కేయూబి అప్డమింగ్, సిటీ స్కాన్ అబ్డమింగ్, ఎమ్మారై స్కాన్ కూడా తీయడం జరిగింది అయినా ఎలాంటి ప్రాబ్లం కనబడలేదు ఓ చిన్న ఇన్ఫెక్షన్ మాత్రమే చూపిస్తుంది దానికి ఇంత నొప్పి ఉండదని డాక్టర్లు చెబుతున్నారు చివరికి వారికి తెలిసిన డాక్టర్ ఝాన్సీ రాణి గైనకాలజిస్ట్, సూయించగా ఇది చిన్న పిల్లల విషయం అనుభవజ్ఞులైన చిన్నపిల్లల డాక్టర్ కు చూపించండి అని తెలిపారు వెంటనే హైదరాబాదులో తెలిసిన డాక్టర్లు సంప్రదించాలనుకున్నారు చివరకు మన వికారాబాద్ ప్రాంతానికి చెందిన టీ ఆనంద్ చిన్నపిల్లల డాక్టర్ గుర్తుకొచ్చి మరుసటి రోజు ఉదయం ఆయనకు చూపించారు వెంటనే కిడ్నీ కే యూ బి అబ్డమింగ్ స్కానింగ్ రాశారు నార్మల్ వచ్చింది తర్వాత ఎమ్మారై స్కానింగ్ రాశారు సాయంత్రం వరకు నార్మల్ రిపోర్ట్ వచ్చింది రాత్రి 7:30 కు సుదీర్ఘంగా ఆలోచన చేసి ఒక బ్లడ్ టెస్ట్ రాశారు రాత్రి ఎనిమిదిన్నరకు గంటలకు రిపోర్టు వచ్చింది అందులో అసలు సమస్య గుర్తించాడు వెంటనే ఆపరేషన్ చేసే డాక్టర్ సలహా కోసం పంపించారు ఆ డాక్టర్ కూడా ఇంజక్షన్లు ఇస్తే సరిపోతుంది అని చెప్పారు వెంటనే ఇంజక్షన్లు ఇవ్వడం ప్రారంభించారు నెల రోజుల తర్వాత సమస్య గుర్తించి వైద్యం అందిస్తున్న డాక్టర్ టి ఆనంద్ చిన్నపిల్లల వైద్య నిపుణుడు.

# పిల్లలలో మానసిక ఎదుగుదల గూర్చి అవగాహనసదస్సు



**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ రూరల్ హన్మజిపేట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని జడ్పిహెచ్ఎస్ హన్మజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.దివ్య శ్రీ ఆధ్వర్యంలో డా.ప్రవీణ్ కుమార్ సీనియర్ సైకాట్రిస్ట్ పిల్లలలో మానసిక ఎదుగుదల డ్రగ్ ఆడక్షన్ మాదకద్రవ్యల వినియోగం పై అవగాహనా కల్పించినారు.టోల్ ఫ్రీ నంబర్ 14416 కి కాల్ చేసి తమ సమస్యను తెలిపి దానికి సంబందించిన పరిష్కారం లభిస్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రావు ఆరోగ్య విస్తరణ అధికారి స్వామి ఆరోగ్య పర్యవేక్షకులు గంగమరాజు ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## ఘనంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి జన్మదినవేడుకలు..



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 55 వ జన్మదినం సందర్భం గా మియాపూర్ లోని యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ , చైర్మన్ మియాపూర్ జనరల్ సెక్రటరీ యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో వివేకానంద అనాథ శరణాలయం లో సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి యువత కి స్ఫూర్తిదాయకం అని , ఓ విలక్షణమైన నాయకుడని చిన్నవయసులోనే రాజకీయాల్లోకి వచ్చి తనదైన ముద్ర వేసుకుని డైనమిక్ లీడర్గా ఎదిగారంటూ కొనియాడారు.జెడ్ పీటీసీ స్థాయి నుండి సీఎం అవ్వటం వరకు తన ప్రయాణం ఒక మైలురాయిగా చరిత్రలో నిలిచిపోతది అని కొనియాడారు.టీపీసీసీ అధ్యక్షుడిగా నేతలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటంలో రేవంత్ రెడ్డి కీలక పాత్ర పోషించారని యలమంచి ఉదయ్ కిరణ్ వివరించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఓం సాయి ఆర్ఫనేజ్ వృద్ధులకి,పిల్లలకి స్వీట్స్ పంచి రేవంత్ రెడ్డి మరిన్ని పుట్టిన రోజులు చేసుకోవాలని మరియు ప్రజాసేవ చెయ్యాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు,సీఎల్పీ పద్మిని ,సత్య రెడ్డి, రవికుమార్, బాలమురళి, నవీన్, శరత్, సతీష్, వినోద్ గురు ,ప్రసాద్, ప్రవీణ్ రెడ్డి, ,ప్రణీత్, వాసు, చంద్రశేఖర్, వినోద్, వినయ్ ,కృష్ణ, ఎల్వీ సాంబశివరావు,మియాపూర్ పార్టీ కార్యకర్తలు, యువత భారీ ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం

### పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త

సంగారెడ్డి జిల్లా తెల్లాపూర్ అం బేద్కర్ కాలనీ సంగారెడ్డి జిల్లా యా దవ సంఘం అధ్యక్షులు పెరుగు ఐలేష్ యాదవ్ కుమా రుడు గంట స్వామి పెరుగు వివేక్ యాదవ్ మహా పడిపూజ ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యా దవ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ 41 రోజులు ఎంతో భక్తి శ్రద్దలతో అయ్యప్ప దీక్షలు స్వాములు నిష్ఠతో నిర్వహిస్తారు. వాళ్ళందరికీ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షాలు నిండుగా ఉండాలని వాళ్ళ కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని అయ్యప్ప స్వామిని వేడుకున్నారు. కార్తీక మాసం అయ్యప్పస్వామి మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కన్నె స్వామి పెరుగు వివేక్ యాదవ్ పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు అయ్యప్ప పడిపూజ కార్యక్రమం లో పాల్గొని అన్న ప్రసాద దాత పెరుగు ఐలేష్ యాదవ్ అఖిల భారత యాదవ మహాసభ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో ఘనంగా మహా పడిపూజ వేలాదిగా అయ్యప్ప స్వామి తరలివచ్చారు. స్వామియే శరణం అంటూ అయ్యప్ప స్వామిని హర్షధ్వనాలతో వేడుకున్నారు పూజా కార్యక్రమంలో పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మారబోయిన రాజు యాదవ్, ఎన్ ఎన్ రెడ్డి టెక్స్టైల్స్ మెన్స్ బోటిక్ షాప్ ప్రొప్రైటర్ కుశల్ రెడ్డి, పెరుగు రమేష్ యాదవ్, ఆర్ సి పురం యాదవ్ సంఘం లక్డారం మల్లేష్ యాదవ్, శ్రీధర్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, కుమార్ యాదవ్, రాఘవేందర్, కృష్ణ, పెరుగు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు అయ్యప్ప స్వామి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అయ్యప్ప స్వామివారి దర్శించుకున్నారు తీర్థ ప్రసాదాలు అన్న ప్రసాదాలు భక్తులు స్వీకరించారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8

మునగాల: మండలకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయమందు, తెలంగాణ రథసారథి ముఖ్యమంత్రివర్యులు ఎనుమల రేవంత్ రెడ్డి, జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు పార్టీ కార్యాలయంలో నిర్వహించారు, ఈ కార్యక్రమానికి మునగాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోప్పుల జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎలక నరేందర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి పనస విజయ్, మునగాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి రషీద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమపంగు శంకర్, చింతకాయల నాగరాజు, నాగేశ్వరావు, శెట్టి గిరి, అక్కినపల్లి రవి, లంజపల్లి శ్రీను, మండవ శ్రీను, నాగేష్, చిన్న, జాను, నరేష్, ఆనంద్, వహీద్, తదితరులు పాల్గొని పార్టీ కార్యాలయంలో రేవంత్ రెడ్డి గారి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

## మలేషియాలో మైటా దశాబ్ది వేడుకలకు రవీందర్ యాదవ్

### దశాబ్ది ఉత్సవాల సందర్భంగా హాజరు

### మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో కలిసి మలేషియాలో పర్యటిస్తున్న రవీందర్ యాదవ్

### ప్రపంచంలోని తెలంగాణ వారికి అండగా నిలిచిన కేసీఆర్

### భారాస పాలనలో స్వర్ణయుగం.. రేవంత్ పాలనలో నరకం

### మలేషియా నుంచి భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ ధ్వజం

శేరిలింగంపల్లి నీలగిరి వార్త , రంగారెడ్డి జిల్లా ప్రతినిధి




మలేషియాలో నిర్వహిస్తున్న మైటా దశాబ్ది వేడుకలకు భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ కార్యక్రమంలో పాల్గొనేందుకు మలేషియా చేరుకున్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ తో పాటు రవీందర్ యాదవ్ వేడుకలకు హాజరుకానున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తొలి నాళ్లలో మలేషియాలోని తెలంగాణ ప్రజలు... మలేషియా తెలంగాణ అసోసియేషన్ ను ఏర్పాటు చేశారు. మైటా ఏర్పాటు అయి పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా నేడు దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం సాయంత్రమే బయలుదేరి రవీందర్ యాదవ్ మలేషియా చేరుకున్నారు. కౌలలంపూర్ ఎయిర్ పోర్టులో మైటా అసోసియేషన్ అధ్యక్షుడు తిరుపతి, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. నేడు జరిగే కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలతో పాటు రవీందర్ యాదవ్ కలిసి పాల్గొననున్నారు. మైటా దశాబ్ది వేడుకలకు అతిథిగా హాజరవుతుండటంపై రవీందర్ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారాస అధినేత కేసీఆర్ ప్రపంచంలోని నలుమూలలోని తెలంగాణ వారిని ఒక్కటిగా చేశారన్నారు. మలేషియాలోని తెలంగాణ వారికి అండగా ఉండేందుకు మైటా ఏర్పాటును ప్రోత్సహించారని గుర్తు చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో ప్రగతి పరుగులు తీస్తే.. సీఎం గా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం దివాళా తీసే పరిస్థితులకు వచ్చిందన్నారు. కాంగ్రెస్ సర్కార్ తీరుతో ప్రజలు నరకం అనుభవిస్తున్నారని విమర్శించారు. ప్రజలు అందరూ మెచ్చిన నేతగా కేసీఆర్ జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు. కేసీఆర్ పేరును జనం మనస్సుల్లోంచి తుడచడం ఏ ఒక్కరి వాళ్ల కూడా కాదన్నారు. కాంగ్రెస్ పార్టీ కక్ష్యసాధింపు చర్యలతో ప్రతిపక్ష నేతలను ఇబ్బందులకు గురి చేసేలా కుట్రలు పన్నుతుందని రవీందర్ యాదవ్ ఆరోపించారు.

## నరేందర్‌ను సన్మానిస్తూ అభినందనలు తెలియజేసిన బేరి రామచందర్ యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త రంగారెడ్డి జిల్లా ప్రతినిధి



కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ముద్దంగుల శేఖర్ చంద్ర రెండో అబ్బాయి నరేందర్, శిక్షకులు శ్రీకాంత్ యాదవ్ ప్రియ శిష్యుడు నరేందర్ మరి ఈ సందర్భంగా శ్రీకాంత్ యాదవ్ కి కూడా అసోసియేషన్ తరపున అభినందనలు తెలియజేస్తూ మరి ఎంతోమంది శిష్యులని కుస్తీ పోటీలో శిక్షణ ఇస్తూ అంతర్జాతీయ స్థాయిలో వాళ్ళని తీర్చిదిద్దినందుకు వారికి కూడా మనస్ఫూర్తిగా అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ కుస్తి పోటీల్లో విజయం పొందుతూ అంతర్జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు సెలెక్ట్ అయిన సందర్భంగా నేతాజీ నగర్ వెల్ఫేర్ యూత్ అసోసియేషన్ తరపున వారికి సన్మానించడం జరిగింది. మరి నేతాజీ నగర్ లో ప్రతి యువకుడు కూడా ఈ విధంగా మన నరేందర్ లాగా స్పోర్ట్స్ రంగంలోనే కాక ఇంట్రెస్ట్ ఉన్న యే రంగంలో నైనా శిక్షణ పొంది మరి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి మరి కాలనీకి మంచి పేరు తెచ్చి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ సందర్భంగా మన నరేందర్ కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము అని అన్నారు.బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ నరేష్ మరియు శ్రీకాంత్ యాదవ్ కుస్తీ పోటీలలో అంతర్జాతీయ స్థాయికి వెళ్లడం చాలా సంతోషకరమని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు మరి ప్రభుత్వాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు క్రీడాకాలని ప్రోత్సహించి వాళ్ళకి అన్ని విధాల ప్రభుత్వ ఆదుకోవాలని మరి అనేక ప్రతి మండలంకు ఒక క్రీడా ప్రాంగణం కుస్తీ శిక్షణ ప్రాంగణం ఏర్పాటు చేయాలని ప్రభుత్వాలను కోరారు. క్రీడాకారులకు ప్రభుత్వాలు అండగా నిలబడాలి అని అన్నా రు. క్రీడాకారులు మంచి క్రమశిక్షణతో పోటీల్లో పాల్గొని పుట్టిన ఊరికి కన్నతల్లి తండ్రికి దేశానికి మంచి పేరు తేవాలని అన్నారు నేటి యువతరం క్రీడారంగంలో ముందుండాలి అని అన్నారు.

## బిఆర్ఎస్ నుండి సీపీఐలో చేరిక




### ప్రజల కోసం పోరాడేది కమ్యూనిస్టులే

### పల్లా నరసింహారెడ్డి సిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మండలం పడమట పల్లి గ్రామంలోని టిఆర్ఎస్ పార్టీ సభ్యులు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పళ్ళ నరసింహారెడ్డి సమక్షంలో సిపిఐ పార్టీలో చేరడం జరిగింది. పార్టీలో చేరిన వారికి సిపిఐ కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సాటు మాట్లాడుతూ ప్రజల కోసం పోరాడేది ప్రజల పక్షా నిలబడేది కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు అధికారం ఉన్న లేకున్నా ఎల్లప్పుడూ ప్రజల క్షేమమే ముఖ్యంగా భావించి పాలకులకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధిస్తుందని అన్నారు. పాలకుల అవలంబించి ప్రజా వ్యతిరేక విధానాలు ఎండ కట్టడంలో ఎర్రజెండా అగ్ర భాగం లో నిలబడుతుందని అన్నారు. సిపిఐ నాయకత్వంలోనే పడమట పల్లి గ్రామంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. దేశంలో సిపిఐ ఏర్పడి 100 సంవత్సరాల అవుతున్న సందర్భంగా పార్టీ పోరాట కార్యక్రమాన్ని త్యాగాలను ప్రజలకు వివరిస్తున్నామని అన్నారు టిఆర్ఎస్ నుంచి సిపిఐ లోకి వచ్చిన వారిలో జహంగీర్, గౌస్ ఎండి వలి తోపాటు 10 కుటుంబాలు చేరారని అన్నారు. సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి పల్లా రంగారెడ్డి అధ్యక్షత వహించగా మండల కార్యదర్శి దేప సుదర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ కిన్నెర యాదయ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వల్లమల్ల ఆంజనేయులు ,కాటం గోవర్ధన్,ఉడుత జంగయ్య, కందె వెంకటయ్య, రామ్ రెడ్డి కడారి నరసింహ జనార్దన్ రెడ్డి పల్లే కృష్ణయ్య,తదితరులు పాల్గొన్నారు.

## హరికిషన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి, పత్రికా రంగానికి తీరనిలోటు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8



మునగాల:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు కామ్రేడ్ చిల్లంచర్ల హరికిషన్ అకాల మృతి కమ్యూనిస్టు పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని మహాజన సోషలిస్టు పార్టీ ఎమ్మెస్ ఎం.ఎస్.పి. జిల్లాప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగలు అన్నారు, శుక్రవారం తెల్లవారు జామున అనారోగ్య సమస్యతో మృతి చెందిన మునగాల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు చిల్లంచర్ల హరికిషన్ మృతదేహాన్ని వారి నివాసం నందు సందర్శించి వారి భౌతిక గాయంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం సంతాప సభలో వారు మాట్లాడుతూ, చిన్ననాటి నుండి తన తండ్రి స్వతంత్ర సమరయోధుడు అమరజీవి కామ్రేడ్ చిల్లం చర్ల రఘునాథం అడుగుజాడల్లో నడిచి విద్యార్థి యువజన నాయకుడిగా మరియు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా అనునిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి మండల ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో హరికిషన్ కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగానే కాక జర్నలిస్టుగా గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నేడు వారు అకారణంగా అనారోగ్య సమస్యతో మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో (ఎం.ఎస్.పి.) మహాజనసోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్యమాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త , కూకట్ పల్లి ఏరియా

కూకట్పల్లి నియోజకవర్గంలో బాలానగర్ పులి శివకుమార్ గౌడ్ శ్రీకాంత్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలకు కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేశారు. రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు కట్ చేసిన కేకును అందరికీ పంచి పెట్టారు ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు అందుతాయి అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ,ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి ,మాజీ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మణ్ , శివ చౌదరి, నయీమ్, బచ్చు మళ్ళీ, అస్లాం, అశోక్, కిట్టు, గోవింద్ గౌడ్ ,అరుణ్ ,డివిజన్ అధ్యక్షురాలు రేణుక కార్యకర్తలు స్థానిక నాయకులు మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మార్త కృష్ణమూర్తి



మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 9

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండల పరిధిలోని చందుపట్ల గ్రామానికి చెందిన రైతు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు వాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి రాజ్యలక్ష్మి రెడ్డి ల కుమార్తె దుర్గ భవాని రెడ్డి కి మహబూబాబాద్ జిల్లా పడమటి గూడెం గ్రామానికి చెందిన అక్కిరెడ్డి వెంకట్ రెడ్డి రజిత రెడ్డి ల ప్రధమ పుత్రుడు వివేక్ రెడ్డి తో దంతాలపల్లి గ్రామంలోనీ శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో శుక్రవారం జరిగిన వివాహ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వధూవరులను ఆశీర్వదించడం జరిగినది ఈ కార్యక్రమంలో మద్దిరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నలమాస ఉపేందర్ కసనబోయిన శేఖర్ నవుల్ల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హరికిషన్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరనిలోటు

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్



మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 8

మునగాల:భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులు కామ్రేడ్ చిల్లంచర్ల హరికిషన్ అకాల మృతి కమ్యూనిస్టు పార్టీకి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు, శుక్రవారం తెల్లవారుజామున అనారోగ్య సమస్యతో మృతి చెందిన మునగాల గ్రామానికి చెందిన సిపిఐ పార్టీ నాయకుడు చిల్లంచర్ల హరికిషన్ మృతదేహాన్ని వారి నివాసం నందు సందర్శించి వారి భౌతిక గాయం పై జిల్లా సిపిఐ పార్టీబృందం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం నిర్వహించిన సంతాప సభలో వారు మాట్లాడుతూ, చిన్ననాటి నుండి తన తండ్రి స్వతంత్ర సమర యోధుడు అమరజీవి కామ్రేడ్ చిల్లం చర్ల రఘునాథం అడుగుజాడల్లో నడిచి విద్యార్థి యువజన నాయకుడిగా మరియు కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగా అనునిత్యం ప్రజలతో సంబంధాలు కలిగి మండల ప్రజలకు ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంతగానో హరికిషన్ కృషి చేశాడని కమ్యూనిస్టు పార్టీ సభ్యుడిగానే కాక జర్నలిస్టుగా గత 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజలకు వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ నేడు వారు అకారణంగా అనారోగ్య సమస్యతో మరణించడం అత్యంత బాధాకరమని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఐ పార్టీ కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పైడిమర్రి వెంకటనారాయణ, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి సృజన, మండవ వెంకటేశ్వర్లు, నంద్యాల రామిరెడ్డి, బద్దం కృష్ణారెడ్డి, సిపిఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు,దేవారం వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, నల్లపాటి శ్రీను, కాసర్ల కోటేశ్వరరావు, ఎలక నరేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కంది బండ సత్యనారాయణ, సుంకర అజయ్ కుమార్, లింగారెడ్డి, ఎల్వి రామయ్య, సిపిఐ మండల కార్యదర్శి చిల్లం చర్ల ప్రభాకర్, సిహెచ్ సీతారాం జన సమితి మండల అధ్యక్షుడు వి మట్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల రూపాయల చెక్కు పంపిణీ



దేవరకొండ నీలగిరి వార్త

నేరేడుగొమ్ము మండలము పేర్వాల గ్రామానికి చెందిన కురకుల రామస్వామి ఇటీవల తన కాలేయము పనిచేయకపోవడం తో మృతి చెందాడు. ప్రధాన మంత్ర జీవాన్ యోజన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లో పాలసీ చేసినందున అతని బార్య కురాకుల యాదమ్మకు 2,00,000/- రెండు లక్షల రూపాయలు చెక్కును యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దేవరకొండ బ్రాంచ్ మేనేజర్ పున్న సంతోష్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రములో ఏరియా మేనేజర్ షేక్ జెలీల్ బ్యాంక్ సిబ్బంది అకుతోట వెంకటేష్, హనుమంతు శ్రీశైలం, కడారి తిర్పతయ్య, కుంభం మహేశ్, తదితరులు ఉన్నారు .

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి ఆయన పుట్టినరోజు పురస్కరించుకొని రావడంతో జన్మదినం సందర్భంగా శుక్రవారం యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జిల్లా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మరియు భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, సహచర ఎమ్మెల్యేలు ,ప్రజా ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు .

## శ్రీశ్రీశ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసం దీపోత్సవం



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని ఉప్పు వాగు వద్ద గల శ్రీ శ్రీ శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం కార్తీకదీపం కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర్ సుజాత, తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం స్వామివారికి అర్చనలు అభిషేకాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు అనంతరం సాయంత్రం 6 గంటలకు దేవాలయ ప్రాంగణం వద్ద ఆకాశ దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీ స్పందన వస్తుందని మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటూ విజయవంతం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు మాసమంతా ఆకాశ దీపతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మసన మణిదీప్ ,మాకం చంద్రమౌళి, ముసిని అంజన్, మసన గిరి, రావిరాల రాజరత్నం అరుణ, పగిడిమర్రి సాయి చంద్ర , పున్న వెంకటేష్ నేత, ఆలయ అర్చకులు రవి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న ఇంటింటి సర్వే

### వార్డులలో సందర్శించి సర్వేను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ వై. సుదర్శన్

దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ వై సుదర్శన్ తెలిపారు. శుక్రవారం దేవరకొండ పట్టణంలోని సర్వేపై ఆయన పలు వార్డులలో సందర్శించి సర్వే పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమారేటర్లు ప్రభుత్వ గైడ్ లైన్ ప్రకారం సమాచారాన్ని సేకరించాలని ఆయన సూచించారు. ఇప్పటికే దేవరకొండ పట్టణంలో ముమ్మరంగా సర్వే కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ శక్రు నాయక్, జగమంత్, రవికుమార్, మున్సిపల్ ఆర్ పి మంజుల, వార్డ్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.



## భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆల్ ఇండియా మహాసభ కరపత్రం విడుదల



### యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కలమూరి పరుశురాం

నీలగిరి వార్త, కొండమల్లేపల్లి:

దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గల క్రాంతి ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులతో సమావేశమై మహాసభల కరపత్రం విడుదల చేశారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ మొట్టమొదటి అఖిల భారత మహాసభలు 2024 డిసెంబర్ 14, 15 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విజయవాడ కేంద్రంలో నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. యూఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం 1984 సంవత్సరంలో ఉస్మానియా యూనివర్సిటీ పోరాటల గడ్డమీద ఏర్పడింది. అధ్యయనం, ఐక్యత, పోరాటం అనే నినాదంతో ముందుకు సాగుతోంది. దేశంలో అందరికీ సమాన విద్య అవకాశాలు కల్పించాలని విద్యారంగా అభివృద్ధికై వాటి నుంచి నేటి వరకు కృషి చేస్తూ వస్తుంది అని తెలిపారు. దేశవ్యాప్తంగా విద్యా రంగంలో వస్తున్న మార్పులను చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు కార్చిన రూపొందించుకోవడం ఈ మహాసభ ఆంధ్ర ప్రదేశ రాష్ట్రంలో వేదిక కాబోతుంది అని తెలిపారు. ప్రభుత్వ విధ్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తుందన్నారు. విద్య హక్కు చట్టం అమలు నోచుకోవడం లేదు. దేశంలో కొఠారి కమిషన్ ప్రకారం నిధులు కేటాయించాలని ఉన్న ఎన్ డి ఏ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుండి విద్యను పూర్తిగా మతోన్మాద భావజాలంలోకి తీసుకుపోయే విధంగా నిర్ణయాలు చేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్ లో కూడా కనీసం ప్రణాళిక ఇవ్వడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్య యొక్క 10 శాతం నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించాలని ఉన్న దానికి భిన్నంగా నిధులకోత విధిస్తూ విద్యను ప్రైవేటీకరణ కార్పొరేటర్ వైపుకు నెట్టే ప్రయత్నం పాలకులు చేస్తున్నారని అన్నారు. విద్యారంగంలో పాలక ప్రభుత్వాలు తీసుకొస్తున్న విధానాలపై మరిన్ని ఉద్యమాలు పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు. కాబట్టి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు కార్యక్రమంలో యు ఎస్ ఎఫ్ ఐ దేవరకొండ పట్టణ అధ్యక్షులు మహ్మద్ సౌభాన్ మరియు విద్యార్థులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సూర్యాపేట కార్ ట్రావెల్ న్యూ హైటెక్ బస్ స్టాండ్ యూనియన్ ఎన్నిక



### అధ్యక్షునిగా మరికంటి అంబేద్కర్ ఏకగ్రీవ ఎన్నిక

సూర్యాపేట, నీలగిరి వార్త

సూర్యాపేట పట్టణంలో ప్రయివేట్ వాహనాలు నడుపుకుంటూ జీవనం సాగిస్తున్న వారందరు కలిసి సీనియరైన మరికంటి అంబేద్కర్ని అధ్యక్షునిగా ఏకగ్రావంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ మాట్లాడుతూ కులాలకు, మతాలకు అతీతంగా పేద, మధ్య తరగతి వారిని దృష్టిలో ఉంచుకొని సూర్యాపేట బస్టాండ్ వద్ద నడుపుకునే ప్రయివేట్ వాహనాల నిర్వాహకులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని అన్నారు. వాహనాల నిర్వాహకులకు ఎలాంటి సమస్య వచ్చినా ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, పోతు భాస్కర్ ల ఆశీర్వాదంతో అసోసియేషన్ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికలకు సీనియరైన మైకేల్ శ్రీనివాస్, ఏనుమాముల ప్రసాద్, పర్వతపు కోటాచారిలు ఎన్నికలఅధికారులుగా వ్యవరించి నూతన కమిటీని ప్రకటించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సిహెచ్ వెంకట్, కొండూరు వీరయ్య, పిల్ల సంతు, ఉదయ్ రెడ్డి, వేణు, యాసారపు సైదులు, కోడూరి శేఖర్, కటారి ఉదయ్ తదితర యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పిల్లలమర్రిలో సన్నధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

### రైతులు ఐకెపి కేంద్రం లో మద్దతు ధరతో పాటు 500/- బోనస్ పొందాలి

### పిల్లలమర్రి కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్





నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

పిల్లలమర్రి రైతులు సన్న వడ్లను గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న ధాన్యం ఐకెపి కేంద్రానికి తీసుకుని వచ్చి కనీస మద్దతు ధర పొందాలని, 500/- బోనస్ కూడ పొందాలని వార్డు కౌన్సిలర్ బచ్చులకూరి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం సాయంత్రం పిల్లలమర్రి లో సన్నధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామిలను అమలుచేస్తుందని అన్నారు. రెండు లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫి చేసిందని, ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఆర్టిసి బస్సులలో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట 32 వ వార్డు కౌన్సిలర్ జహీర్, కాంగ్రెస్ పార్టీ 10 వ వార్డు ఇంఛార్జ్ చింతా వెంకన్న, దేవాలయ ఛైర్మన్ తొట్ల సైదులు, మెప్మా సివొ రోజా, ఆర్ పి సునీత, ఐకెపి కేంద్రం నిర్వాహకులు చింతలచెరువు పద్మ, లక్ష్మమ్మ, నాగమణి, వీరమ్మ, యల్లమ్మ, సరిత, సాదక్, దోరపల్లి లింగయ్య, దోరపల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ చిల్లంచర్ల హరికిషన్ మృతి

### అంతిమయాత్రలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించిన మండల జర్నలిస్టులు

### కడసారి నివాళులర్పించిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు



మునగాల ప్రతినిధి నీలగిరి వార్త: నవంబర్ 8

మునగాల గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టు, ఎంజీఎల్ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు, సిపిఐ పార్టీ ప్రాథమిక సభ్యుడు చిల్లంచర్ల హరికిషన్52 అనారోగ్య సమస్యతో శుక్రవారం తెల్లవారుజామున మరణించడం జరిగింది, వారి అంత్యక్రియలు శుక్రవారం మండల కేంద్రంలోని వారి స్వగృహం నందు నిర్వహించగా వారి పార్థివ దేహాన్ని మునగాల మండల జర్నలిస్టులు సందర్శించి వారి పార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, హరికిషన్ పార్ధివదేహాన్ని మండలంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులు మండల ప్రజలు సూర్యాపేట జిల్లా మరియు కోదాడ నియోజకవర్గ పాత్రికేయ మిత్రులు వందలాదిగా సందర్శించి వారిపార్థివ దేహం పై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా వారి స్వగృహం నుండి స్మశాన వాటిక వరకు నిర్వహించిన అంతిమయాత్రలో స్థానిక ప్రజలు పాల్గొని వారు పాత్రికేయ రంగానికి చేసిన సేవల్ని స్మరించుకుంటూ, వారు ప్రజలకు చేసిన ప్రజాసేవలను గుర్తు తెచ్చుకొని వారికి ఘనంగా జోహార్లు అర్పించారు, అలాంటి వ్యక్తి మరణం పాత్రికేయ రంగానికి మరియు ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని మండల జర్నలిస్టులు మరియు వివిధ రాజకీయ పార్టీల నాయకుడు ప్రజలు తమ బాధను వ్యక్తం చేశారు, హరికిషన్ కు మండల జర్నలిస్టులతో పాటు సూర్యాపేట జిల్లా మరియు కోదాడ నియోజకవర్గ జర్నలిస్టులు ఘనంగా జోహార్ అర్పించగా, హైదరాబాదు పట్టణ డిఎస్పి పార్థసారథి, స్థానిక సీఐ రామకృష్ణారెడ్డి ,ఎస్ఐ ప్రవీణ్ కుమార్, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేలా సృజన, పైడిమర్రి వెంకట్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జయపాల్ రెడ్డి, నల్లపాటి శ్రీనివాస్, కొలిశెట్టి బుచ్చి పాపయ్య నరేందర్ రెడ్డి, కాసర్ల కోటేశ్వరరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, దేవారం వెంకటరెడ్డి, ములకలపల్లి రాములు, బిజెపి మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణంరాజు, సిపిఐ మండల కార్యదర్శి చిల్లంచర్ల ప్రభాకర్, ఎం.ఎస్.పి. జిల్లాప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను మాదిగ, మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, ఆకుపాముల పిఎసిఎస్ చైర్మన్ రామ్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు వివిధ గ్రామాల ప్రజలు ఘనంగానివాళులర్పించారు.

## ముఖ్యమంత్రికి కేకు కోసి శుభాకాంక్షలు



దేవరకొండ నీలగిరి వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుక ను దేవరకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఆయన చిత్రపటంవద్ద కేకు కోసిచేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ పొట్ట ప్రభు కంబాలపల్లి వెంకటయ్య. అరేకంటి ఏసన్న, పొట్ట శేఖర్ అంకూరి అశోక్ మా మాతంగి వంశీకృష్ణ అంకూరి వంశీ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## 25వ (సిల్వర్ జూబ్లీ) సంకల్పిత పాదయాత్ర





నీలగిరి వార్త ప్రతినిధి మఠంపల్లి:

శ్రీ మాన్ ముక్కూరు లక్ష్మీ నరసింహ చారియార్ స్వామి వారలచే సంకల్పంచబడిన పాదయాత్రలో భాగంగా 25వ సంకల్పత యాత్రను శ్రీమన్ ముక్కూరు శ్రీనివాసన్ చే శ్రీ క్రోధి నామ సంవత్సర కార్తీక శుద్ధ సప్తమి ఉత్తరాషాఢ నక్షత్రమున ఉదయం 5 -00 గంటలకు కోదాడ పట్టణము, శ్రీ మేళ్లచెరువు కాశీనాథం గారి గృహాము నుండి ప్రారంభించబడి సాయంకాలము వరకు మట్టపల్లి మహా క్షేత్రమునకు పాదయాత్ర కొనసాగింది. ఇట్టి పాదయాత్రలో పాల్గొనుటకై చెన్నై నగరం నుండి శ్రీ మాన్ ముక్కూరు శ్రీనివాసన్ స్వామి వారు పీఠయుక్తముగా తెలవారు ఝామున 4-00 గంటలకు కోదడ పట్టణము విచ్చేశారు. గత 25 సంవత్సర కాలం నుండి మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి వారి భక్తుల సహకారంతో పాదయాత్రలో వచ్చిన వారికి మఠంపల్లి లో శ్రీ కనకదుర్గ అలయంలో అన్నదానం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్వామి వారి సంకీర్తనలతో, భజన కార్యక్రమంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో లక్ష్మీ నరసింహస్వామి స్వాములు, అయ్యప్ప స్వాములు, శివ స్వాములు భరీ సంఖ్యలో పాల్గొన్నారు. మఠంపల్లి వాసవి మహిళ సంఘం వారు ఈ కార్యక్రమంలో వారి సేవలు అందించారు.

## సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా బయలుదేరిన చెవిటి వెంకన్న యాదవ్



మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 9

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల నుండి సీఎం రేవంత్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా బయలుదేరిన చెవిటి ఎంకన్న యాదవ్ మండల కేంద్రం మద్దిరాల నుండి శుక్రవారం మూసి ప్రక్షాళన కోసం యాదాద్రి జిల్లా యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం నుండి మన తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పాదయాత్రకు మద్దతుగా మద్దిరాల మండలం నుండి సూర్యాపేట జిల్లా డిసిసి అధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో మద్దిరాల మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల అవిలమల్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి తీగల వెంకన్న మద్దిరాల కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నలమాస ఉపేందర్ మేడిదల అనిల్ రేసు లింగయ్య కసనబోయిన శేఖర్ సిలువేరు లింగరాజు భాషబోయిన నాగయ్య కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం

### 300మందికి పైగా రక్తదానం






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ సీఎం ఏనుముల రేవంత్ రెడ్డి జన్మదినం పురస్కరించుకొని కామారెడ్డి మున్సిపాలిటీలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. తలసేమియాతో వ్యాధితో భాధపడుతున్న చిన్నారుల కోసం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియా చంద్రశేఖర్ రెడ్డి రక్త దాన శిబిరం నిర్వహించడం జరిగింది. 283 మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా కామారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ ఇలియాస్ హాజరై, రక్త దానం చేసిన వారితో మాట్లాడారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ ఆవరణలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్ ను కట్ చేశారు. తలసేమియా వ్యాధితో భాధ పడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినందుకు మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందప్రియ చంద్రశేఖర్ రెడ్డి ని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఇలియాస్ అభినందనలు తెలిపారు. రక్తదానం చేయడం కోసం ముందుకు వచ్చిన వారికి సర్టిఫికెట్స్ అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాష్ శ్రీనివాస్ రావ్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, ఐవిఎఫ్ సేవాదళ్ స్టేట్ చైర్మన్ డాక్టర్ బాలు, డాక్టర్ జమిల్, పుట్ల అనిల్, వెంకట రమణ,వెద ప్రకాష్, అరతి, దివ్యంగ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు జంగం శ్రీశైలం మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాకులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో నిందుతుని 8 నెలల కారాగార జైలు శిక్ష




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలో గంజాయి కేసులో నిందుతుని 8 నెలల కారాగారా శిక్ష విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి శుక్రవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సిఐ వీర ప్రసాద్ తెలిపారు ఈ మేరకు సిఐ మాట్లాడుతూ గంజాయి సరఫరాకు తాగుటకు పాల్పడిన నిందుతునిపై తేది.23 డిసెంబర్ 2020 రోజున వేములవాడ పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తరలించడం జరిగింది.విచారణ అనంతరం విచారణ అధికారి వెంకటేష్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నిందుతుని అనునతనికి 8 నెలల కారాగార జైలు శిక్ష విదించడం జరిగింది. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం డయల్ 100 లేదా ఫోన్ నెంబర్ 87126 56392కి సమాచారం అందించగలరని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుదని సిఐ తెలిపారు.

## ఏ ఒక్క ఇల్లు కూడా వదలి పెట్టకుండా హౌస్ లిస్టింగ్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో మండల ప్రత్యేక అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇంటింటి సమగ్ర సర్వే కార్యక్రమంలో భాగంగా మొదటి దశలో చేపట్టిన హౌస్ లిస్టింగ్ పనులను వెంటనే పూర్తిచేయాలని అన్నారు. హౌస్ లిస్టింగ్ చేసి ప్రతీ ఇంటికి స్టిక్కరింగ్ చేశారా, లేదా అనేవి మండల ప్రత్యేక అధికారులు పరిశీలించాలని తెలిపారు. ప్రతీ వి. ఐ. పి. ఇళ్లు లిస్టింగ్ చేశారా, లేదా అనేది కూడా పరిశీలించాలని అన్నారు. ఎన్యూమరేషన్ బ్లాక్ గ్రామ పంచాయతీల వారీగా నిర్వహించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న హౌస్ లిస్టింగ్ పనిని త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. ఇంటింటి సమగ్ర సర్వే పనులను కూడా చేపట్టి ప్రతీ అంశం వారీగా, ప్రతీ వ్యక్తి యొక్క సమాచారాన్ని బుక్ లెట్ ప్రకారం సేకరించాలని తెలిపారు. మండలాల వారీగా హౌస్ లిస్టింగ్ వివరాలను సేకరించి సమీక్షించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ లు రంగనాథ్ రావు, ప్రభాకర్, మండల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.



## కళాకారుల రాష్ట్ర సదస్సు కరపత్రంను ఆవిష్కరించిన కళాకారులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ నృత్య కళానికేతన్ జిల్లా సాంస్కృతిక కళా సంస్థ కళాకారుల ప్రధాన కార్యాలయం వేములవాడ నందు రాజన్న సిరిసిల్ల జిల్లా కళాకారుల విభాగం అధ్యక్షులు వారాల దేవయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి ప్రత్యేక ఆహ్వానితులు ఉత్తర తెలంగాణ రాష్ట్ర కళాకారులు కోఆర్డినేటర్ రాములు జిల్లా సమైక్య అధ్యక్షుడు శ్రీనివాస్ మురళి మధు ప్రముఖ రచయిత గాయకుడు బొజ్జ ఎల్లయ్య కరీంనగర్ జిల్లా ఉద్యమ కళాకారుల విభాగం అధ్యక్షులు సత్రం సరిత మహిళా విభాగ అధ్యక్షులు మరియు గాయని కరీంనగర్ జిల్లా సత్తయ్య హరీష్ చంద్రయ్య తేల్ల లత గౌతమి హన్మాండ్లు రమేష్ లక్ష్మీనారాయణ జిల్లా కళాకారుల విభాగం ప్రధాన కార్యదర్శి చారి వివిధ మండలాల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు ముందుగా కళాకారులు జానపద గేయాలు ఉద్యమ గీతాలు ఆలపించారు అనంతరం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి కళాకారుల రాష్ట్ర సదస్సు కరపత్రం ను ఆవిష్కరించారు యేల్ల పోశెట్టి మాట్లాడుతూ డిసెంబర్ 15 సుందరయ్య విజ్ఞాన కేంద్రం



బాగ్ లింగంపల్లి హైదరాబాద్ నందు జరుగు తెలంగాణ ఉద్యమ కళాకారుల ఆత్మగౌరవ రాష్ట్ర సదస్సులో 33 జిల్లాల కళాకారులు పాల్గొని విజయవంతం చేయగలరని కోరుచున్నాము గత ప్రభుత్వం కళాకారులను పూర్తిగా విస్మరించారని గుర్తు చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం కళాకారులను ఇచ్చిన హామీలను అమలు చేయగలరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మరియు సాంస్కృతిక శాఖ మంత్రి జుపెల్లి కృష్ణారావుకి మరియు ప్రభుత్వ విప్ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్‌కి కళాకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కళాకారులందరినీ ఆదుకోవాలని కోరుచున్నాము అని తెలిపారు.

## మన రాష్ట్రంలో పండించే ధాన్యంకు మంచి పేరు ఉంది

### పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్






కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్రంలో పండించే బియ్యంకు మంచి పేరుందని, ఆ బియ్యం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాలకు పంపిణీ చేయడం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి డి.ఎస్. చౌహాన్ అన్నారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన రాష్ట్రంలో పండించే ధాన్యం కు మంచి పేరు ఉందని, ఇతర రాష్ట్రాలకు, ఇతర దేశాలకు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో పండించిన బియ్యం తిరిగి నిత్యావసర సరకుల పంపిణీ ద్వారా రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఉత్పత్తితో పాటు క్వాలిటీ ను కూడా పెంచడం జరిగిందని తెలిపారు. మిల్లర్లకు వారి గత సి.ఎం.ఆర్. పనితీరును బట్టి పారదర్శకంగా ధాన్యం కేటాయించడం జరుగుతుందని తెలిపారు. మిల్లర్లు ఎలాంటి అపోహలు, అనుమానాలు పెట్టుకోకూడదని తెలిపారు. మిల్లర్ల సహకారంతో ధాన్యం సేకరైంచడం మిల్లింగ్ చేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలను తీసుకురావాలని, అదేవిధంగా ధాన్యాన్ని శుభ్రపరచి తేవాలని అన్నారు. పంట పూర్తిగా పండి కోతకు ఆస్కారం ఉన్నపుడే కోయాలని తెలిపారు. పచ్చిగా ఉన్నపుడు కోయడం మంచిది కాదని అన్నారు. ఆరబెట్టి తీసుకవచ్చిన ధాన్యాన్ని మంచి మద్దతు ధర కల్పించడం జరుగుతుందని, ఎలాంటి కోతలు చేయబడవని తెలిపారు. పచ్చిపంట కోయడం నేరమని ఆయన అభిప్రాయపడ్డారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతీ గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేయడం జరుగుతున్నదని తెలిపారు. రైతుల వద్దకే ప్రభుత్వ యంత్రాంగం వస్తున్నాదని, రైతుల సంక్షేమమే ప్రభుత్వ ఉద్దేశం అని అన్నారు. అధికారులు నీతి నిజాయితీగా పనిచేయడం ద్వారా మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలను తీసుకువచ్చి కాంట అయిన మూడు, నాలుగు రోజుల్లోనే చెల్లింపులు జరుగుతాయని తెలిపారు. నాణ్యమైన ధాన్యం ప్రతీ బస్తాలో 40.650 కిలోలుగా తూకం వేయడం జరుగుతుందని, రైతులు ఈ విషయాన్ని గ్రహించాలి తెలిపారు.

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ,జిల్లాలో 423 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్నరకం వడ్లు కొనుగోలుకు అవసరమైన చోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 51,480 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచామని తెలిపారు. రైస్ మిల్లర్లు బ్యాంక్ గ్యారంటీ పత్రాలు అందజేశారని, గోనె సంచులు సమస్యలు లేవని తెలిపారు. అవసరమైన ఇంటర్మీడియట్ గోదాంలు అందుబాటులో ఉన్నాయని, ధాన్యం మిల్లులకు రవాణా చేసేందుకు 10 ట్రాన్స్ పోర్టర్లను ఏర్పాటుచేసుకోవడం జరిగిందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. జిల్లాలోని రాష్ట్రంలోనే రోల్ మాడల్ గా తీసుకువస్తామని తెలిపారు. ట్యాబ్ ఎంట్రీలు త్వరగా చేసేందుకు సంబంధిత వారికి తెలియపరుస్తామని అన్నారు. రైతులకు ఏమైనా సమస్యలు ఉంటే తెలుపుటకు టోల్ ఫ్రీ ఏర్పాటుచేయడం జరిగిందని, టోల్ ఫ్రీలో వచ్చిన సమస్యలకు ఎప్పటికప్పుడు సమాధానాలు అందిస్తున్నామని తెలిపారు.

ఎస్పీ సింధు శర్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్ చెక్ పోస్టులు ఏర్పాటుచేయడం జరిగిందని, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల నుండి అక్రమ రవాణా అరికట్టేందుకు నిఘా పెట్టామని తెలిపారు.జిల్లా లోని రైస్ మిల్లర్లు మాట్లాడుతూ, రైతులను కాపాడుతూ, మరోప్రక్క ఇండస్ట్రీని కాపాడుకుంటున్నమని తెలిపారు. జిల్లాను రోల్ మోడల్ గా చేస్తామని అన్నారు. ధాన్యం నిల్వకోసం అవసరమైన గోదాములు, స్థలం ఉందని తెలిపారు.

అనంతరం సదాశివనగర్‌లోని కొనుగోలు కేంద్రాన్ని, బిక్నూర్ మండలం జంగంపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ , అధికారులతో కలిసి సందర్శించారు. ఆయా కేంద్రాల్లో తిరిగి వరి ధాన్యం తేమశాతం కొలిచి, సంబంధిత రైతులకు పలు సూచనలు చేశారు. రైతులు ధాన్యం పంటను ఆర బెట్టుకుని కేంద్రాలకు తీసుకువచ్చి, మంచి ధరను పొందాలని తెలిపారు. పచ్చి పంటను కోయవద్దని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఆర్డీఓ రంగనాథ్ రావు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, ఇన్చార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి నరసింహ రావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, రైస్ మిల్లర్లు, ఆయా కేంద్రాల ఇంచార్జీలు, రైతులు, పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి దమ్మూంటే హైదరాబాద్ నుండి పాదయాత్ర చేయాలి

### ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

నల్గొండ జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టిన పాదయాత్రపై ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తూ,రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ పాదయాత్రను మొదలుపెట్టడం విడ్డురంగా ఉందని తెలిపారు.ఎమ్మెల్యే ధన్ పల్ మాట్లాడుతూ, రేవంత్ సర్కార్ కు దమ్మూంటే హైదరాబాద్ లో కూల్చిన ఇళ్ల దగ్గర నుండి పాదయాత్ర ప్రారంభించాలి అని డిమాండ్ చేసారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఆరు గ్యారంటీలను, రైతులకు రుణమాఫీ, మహిళలకు 2500 రూపాయల సహాయం వంటి హామీలను పూర్తిగా అమలు చేయడంలోనూ విఫలమయ్యరని ఈ పాదయాత్ర వల్ల ఎలాంటి ప్రయోజనాన్ని పొందారు అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లో ఇళ్లను కూల్చి పేదల జీవితాలను అల్లకల్లోలం చేస్తున్నారని, ప్రజలు కష్టపడి తమ ఇళ్లను నిర్మించుకుంటే ఇప్పుడు ఉన్న ప్రభుత్వం వారి ఇళ్లను కూల్చడం దుర్మార్గం అని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లకు అనుమతులు ఇచ్చి ప్రజలపై అనేక రకాల బిల్లులు విధించి ఇప్పుడు అవి అక్రమాలు అని ప్రకటించడం అజ్ఞానం అని అన్నారు.మూసి పరివాహక ప్రక్షాళనకు బిజెపి నాయకులు వ్యతిరేకంగా ఉన్నారని, మీరు మూసి ప్రక్షాళన పేరుతో లక్ష కోట్లు దోచుకునేందుకు ప్రయత్నిస్తున్నరని, ప్రజల హక్కులను పక్కన పెడుతూ దుర్మార్గంగా ప్రక్షాళన చేపడుతూ ఇళ్లను కూల్చడం సమర్థించదగిన చర్య కాదని పేర్కొన్నారు.మూసి ప్రాంతం ఇప్పుడు మురికి కూపంగా మారిందని అంటున్నారు కానీ ఈ ప్రాంతాన్ని 50 సంవత్సరాల పాటు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ఈ పరిస్థితి ఏర్పడిందని అని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి సర్కార్ కూల్చిన ఇళ్ల గురించి, ప్రభుత్వ చర్యలు, మూసి ప్రక్షాళన వంటి అంశాలపై సరైన అవగాహన కలిగిన విధానం అవసరం అని తెలియచేస్తూ ప్రభుత్వ విధానాలు కేవలం రాజకీయ ప్రయోజనాలకు అనుకూలంగా కాకుండా, ప్రజల సంక్షేమం కోసం ఉండాలి అని తెలిపారు.

## రాజన్న ఆలయం ముందు రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలు




నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు రాజన్న ఆలయం ముందు ఘనంగా నిర్వహించారు వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక నాయకులతో కలసి వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో 55 కోడెలను కట్టేసి కోడె మొక్కలు చెల్లించి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్ కౌన్సిలర్లు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.



నీలగిరి వార్త

నాగిరెడ్డిపేట్ మండల్ లో మన సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కేక్ కట్ చేసి ఆయన చేసిన ఆరు గ్యారెంటీల అమలుపై మాట్లాడిన నాగిరెడ్డి పేట్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రజలకు ఎంతో సేవలు అందిస్తున్న సీఎం ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటూ కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలకు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు మండల వైస్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ ఠాగూర్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి క్రమ శిక్షణ సభ్యులు రామచందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్లు తెలుగు నాగేశ్వర్ రవీందర్ రెడ్డి హారిప్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి కోఆర్డినేటర్ నర్సింహారెడ్డి మైనార్టీ అధ్యక్షులు హిమం మండల్ యూత్ ప్రెసిడెంట్ శ్రీరామ్ గౌడ్ కలాలి సురేందర్ గౌడ్ మరియు ప్రభు గౌడ్ మాజీ సర్పంచ్ శివ కుమార్ మైనార్టీ విలేజ్ అధ్యక్షులు కలీం ఫరూక్ బాయ్ గణేష్ మసూద్ శ్రీనివాస్ గౌడ్ సాయ గౌడ్ గోపాల్ హైమద్ మండల విలేజ్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత నూతన కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం

### కంచర్ల బాలకిషన్ గుప్తా



నీలగిరి వార్త హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర వైశ్య కార్పొరేషన్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరైన కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్త, ప్రధాన కార్యదర్శి ముత్యపు సుదర్శన్ గుప్తా, అడ్మిస్ట్రేట్ కార్యదర్శి ఏంసాని సుధాకర్ గుప్తా, సీనియర్ వైశ్య సంఘం నాయకులు ఎర్ర శ్రీనివాస్ గుప్తా పలువురు జిల్లా మహాసభ నాయకులు పాల్గొనడం జరిగింది. కాల్వ సుజాత గారికి శుభాకాంక్షలు తెలియడం జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి పొట్టి శ్రీరాములు మునిమ న్మరాల్ని కలిసిన కామారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు కంచర్ల బాలకిషన్ గుప్తా.